18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 24 మార్చి 2025 | పేజీలు 9

# వేద విద్య దినదినాభివృద్ధి చెందాలి

**అహోబిలం మఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామీజీ**

**తిరుమల, మేజర్‌న్యూస్:** వేద విద్య దినదినాభివృద్ధి చెందాలని అహోబిలంమఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామీజీ అన్నారు. తిరుమలలో ఉన్న ధర్మగిరి వేద విజ్ఞాన పీఠాన్ని ఆయన ఆదివారం ఉదయం సందర్శించి విద్యార్థులకు అనుగ్రహ భాషణం చేశారు. మాట్లాడుతూ వేద విద్యాభివృద్ధికి టీటీడీ చేస్తున్న కృషి అభినందనీయ మన్నారు. తాను కూడా వేద విజ్ఞాన పీఠం పూర్వ విద్యార్థినే అని గుర్తు చేసుకున్నారు. వేద విద్యా విధానం అమలుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి 17 వేదాలను ఆయన పఠించారు. ఈ కార్యక్రమంలో వేదవిజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రహ్మణ్య అవధాని, టీటీడీ ఆగమసలహాదారులు మోహన రంగాచార్యులు, వేద, ఆగమ పండితులు పాల్గొన్నారు.



# తిరుపతి నగరపాలకలో..
# పన్నుపోటు




- బడా బకాయిదారులపై చర్యలు శూన్యం
- రాజకీయ పలుకుబడి ఉంటే పన్నులు ఎగవేతకు ఎత్తుగడలు
- మున్సిపాలిటీ అధికారులు మనవారైతే పన్నులు నిదానంగానైనా కట్టొచ్చు
- పాత బకాయలపై కన్ను తెరవని మున్సిపల్ అధికారులు
- ఒన్ టైం సెటిల్మెంట్ ప్లాన్‌తోనే ట్యాక్స్ ఎగవేతలు
- 2024-25 ఆర్థిక సంవత్సరం ఈ నెలతో ముగింపు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల వెంకటేశ్వరస్వామి వారి పాదాల చెంత ఉన్న తిరుపతి మహా పుణ్యక్షేత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని చెప్పాలి. దేవాలయాలకు నిలవమైన ఈ పట్టణంలో రోజు వేల సంఖ్యలో యాత్రికులు భక్తులు వస్తూ పోతూ ఉంటారు, అందులోనూ విద్యాలయాలకు నిలయమైన ఈ నగరంలో ఎన్నో విద్యా సంస్థలు, పెద్ద పెద్ద హోటల్స్ లక్షల్లో జనావాసాలు కలిగిన ఉండే నగరం ఈ తిరుపతి నగరపాలక సంస్థ, గ్రామాలు నగరాలు కావాలన్నా, నగరాలు మహా నగరాలుగా విస్తరించాలన్నా... అభివృద్ధి తోపాటు దానికి తగ్గ ఆదాయం పెరగడం కీలక భూమిక పోషిస్తాయి. పెరుగుతున్న జనాభా, నివాస గృహాలు, వ్యాపార సంస్థలకు అనుగుణంగా వసతి సౌకర్యాలు మెరుగుపడాల్సిన పరిస్థితి ఉంటుంది. అవన్నీ సమృద్ధిగా జరగాలంటే ఆదాయ వనరులు భారీగా పెరగాలి.. దీన్ని దృష్టిలో పెట్టుకునే.. ఆయా నగరాల్లో సేవలకు తగ్గట్టు పన్నులను విధిస్తూ ప్రభుత్వాలు నిర్ణయాలను తీసుకుంటూవస్తారు. వాటిని చట్టాలు చేసి పక్కాగా అమలు చేస్తున్నాయి. ఆ నిర్ణయాలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా నగరాలు దినదినాభివృద్ధి చెందుతున్నాయి. ప్రధాన నగరాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న తిరుపతి నగర పాలక సంస్థ ఇప్పుడు మహానగరం వైపు పరుగులతో అడుగులు వేస్తోంది. అయితే దానికి తగ్గట్టు ఆదాయ వనరులు కూడా ఇక్కడ పెరగాల్సిన పరిస్థితి ఉంది. కానీ, కొన్నేళ్లుగా ఈ నగర ఆదాయంలో కీలక భూమిక పోషించే పన్నులు ఆదాయనికి భారీగా గండి పడుతోంది. ఇప్పటి వరకూ సుమారు కోట్ల రూపాయలు పన్ను ఆదాయం బకాయిలు పేరుకు పోయాయి. ఇక రావని భావిస్తున్న బకాయిలు పక్కన పెడితే.. తాజాగా సుమారు కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నట్లు తెలుస్తోంది. ఏళ్లతరబడి ఉన్న మొండి బకాయిల్లో అగ్రస్థానంలో బడాసంస్థలు, వ్యాపారులు, ప్రముఖులే ఎక్కువగా కనిపిస్తున్నారు. తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలోని కొందరు బడా వ్యాపారులు, నేతలు, ప్రముఖులు గత కొన్నేళ్లుగా పన్నులు సక్రమంగా చెల్లించట్లేదు. మొక్కుబడి చెల్లింపులతో నగరంలో చలామణి అవుతున్నట్లు తెలుస్తుంది ,నగరంలో పాత బకాయిలు దాదాపు కోట్లలో పేరుకుపోయినట్లు నిర్ధారణైంది. వీటిల్లో కేంద్ర కార్యాలయాలు, కేంద్ర సంస్థల బకాయిలు ఉన్నట్లు సమాచారం. కేంద్ర కార్యాలయాలని, తాము పన్నులు చెల్లించాల్సిన అవసరం లేదంటూ ఎన్నో ఏళ్లుగా లెటర్ మీదే కాలయాపన చేస్తూ కోట్లల్లో నగరానికి

మిగతా 8లో

# గ్రామాలకే పరిమితమా... పూర్తి మమ్మతులు చేయరా..!

**జాతర కష్టాలు తప్పవా.. తాత్కాలిక మరమ్మతులు: ఈఈ**

**గూడూరు, మేజర్‌న్యూస్:** మండల ప్రధాన రహదారిని ధ్వంసం చేస్తున్న మేఘ సంస్థ.. ప్రజల ఆందోళనల మధ్యం ఎట్టకేలకు దిగి వచ్చిన సంస్థ ప్రధాన రహదారి మరమ్మతులకు శ్రీకారం. మరో రెండు రోజుల్లో రాష్ట్రంలోనే ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే జాతరలలో తూర్పుకనుపూరు పోలేరమ్మ జాతర ఒకటి. దీంతో ఈ రహదారిపై భక్తులు రాకపోకలు తీవ్ర ప్రమాదాలకు కారణం అయ్యే అవకాశం ఉందని అందరిలో ఆందోళన రహదారి మరమ్మతులకు తమ చేతిలో లేదంటూ ఆర్అండ్‌బి అధికారులు చేతులు ఎత్తేసిన వేళ ఎంఎల్ఏ చొరవ తీసుకుని సాగరమాల రహదారి గుత్తదారు మేఘ ప్రతినిధులతో చర్చించి మరమ్మతులకు చర్యలు తీసుకున్నట్లు సమాచారం. దీంతో రెండు సంవత్సరాలుగా ప్రజలను నానా ఇక్కట్లు పాల్జేసిన మేఘ సంస్థ ప్రధాన రహదారి మరమ్మతులకు చర్యలుత తీసుకుంది. 16వ నంబర్ జాతీయ రహదారి నుంచి ప్రారంభమైయ్యే మండల ప్రధాన రహదారి ప్రధాన గ్రామలైన పాలిచర్లవారిపాళెం, నల్లాయగారిపాళెం(శ్రీ), చేడిమాల, తిక్కవరం, కలవకొండ, బెస్తపాళెం తదితర గ్రామాల వద్ద రహదారి తీవ్రంగా దెబ్బతిని ఈ మార్గంలో ప్రయాణం అంటే నరకమే అని చెప్పొచ్చు. రెండు రోజుల క్రితం పనులు మొదలు పెట్టిన గుత్తేదారు సంస్థ యంత్రాంగం రహదారి మొత్తం కాకుండా ఆయా గ్రామాల వద్ద మాత్రమే మర్మతులు చేయడంతో మిగత రహదారి విషయమేమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రధాన రహదారి మంచి చెడ్డలు చూడాల్సిన ఆర్అండ్‌బి అధికారులు తమకేమి సంబంధం అన్నట్లు కనీసం అటు కన్నెత్తి చూడడం లేదని తెల్పింది. దీంతో గుత్తేదారు తూతూ




మిగతా 2లో




## నాయుడుపేటకు చేరుకున్న కేంద్ర పారిశ్రామిక
# భద్రతా దళం సైకిల్ ర్యాలీ

- టీంకు ఘన స్వాగతం పలికిన డీఎస్పీ చెంచుబాబు
- తీరప్రాంత ప్రజల్లో దేశ భద్రత, సమైక్యతను పెంపొందిస్తూ కొనసాగుతున్న ర్యాలీ
- 60 మంది సిఐఎస్ఎఫ్ బలగాలతో
- పశ్చిమ బెంగాల్ బక్కిలి నుండి తమిళనాడులోని కన్యాకుమారి వరకు కొనసాగనున్న ర్యాలీ

వివరాలు 2లో..



## రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.25 (సోమవారం)
సెహరి : 4.58 (మంగళవారం)

## ఉదయం 9 నుండే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వేసవికాలం ఎండల దృష్ట్యా నేటి నుంచి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, 9.30నుండి 10.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మార్చి 24వ తేది సోమవారం ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం, 9.30 నుండి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందన్నారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.



## సంఘ వ్యతిరేక కార్యక్రమాలపై అప్రమత్తంగా ఉండాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో డిఎస్పి కే.నరసింహమూర్తి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిపట్టణం, టూటౌన్, తొట్టంబేడు పరిసర ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్ట వార్డు పరిసర ప్రాంతాలలో కార్డెన్ అండ్ సెర్చ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.గోపి ఆధ్వర్యంలో జరిగింది. ఈ ప్రాంతంలో నివసిస్తున్నటువంటి అనుమానిత వ్యక్తులు యొక్క గృహాలను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ సంఘ వ్యతిరేక కార్యక్రమాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. శ్రీకాళహస్తి డిఎస్పి ఆధ్వర్యంలో బుచ్చినాయుడు కండ్రిక ఎస్ఐ శ్రీకాళహస్తి మున్సిపల్‌ఆఫీస్ సర్కిల్ వద్ద రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా వాహనాలను నిలిపి డ్రైవర్ల వద్ద ఫేస్ వాష్ చేయించి వారిని పంపడం జరిగింది. తిరుపతి జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు శ్రీకాళహస్తి పట్టణం జయరామ్ రావు స్ట్రీట్‌లో ఓల్డ్ ఏజ్ పర్సన్స్‌తో వారి యొక్క సమస్యలను పోలీసు యొక్క సేవలను వారికి అవసరమైన రీతిలో ఉండే విధంగా మాట్లాడారు.



## మహిళ సృష్టికి మూలం

### మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** మహిళ లేనిదే సృష్టి లేదని అలాంటి మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రతి ఒక్కరు దోహదపడాలని బీసీ నాయకులు జగన్నాథం అన్నారు. అలాగే మన తిరుపతి మన మంచి మహిళలు సమాజ సేవకులకు శ్రేయోభిలాషులకు మన సంస్కృతి కళాసంస్థ తిరుపతి ప్రధాన కార్యదర్శి, కళాకారుడు కలకట రెడ్డప్ప ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ మహిళాదినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఆదివారం స్థానిక (అన్నమయ్య సర్కిల్ దగ్గర) రాస్ భవనం వెనుక, యూత్ హాస్టల్‌లో టిడిపి బీసీ నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం సహాయ సహకారాలతో మహిళా దినోత్సవం ను పురస్కరించుకుని తిరుపతిలోని సమాజసేవ కలిగిన మహిళలను సన్మానించి పసుపు కుంకుమ జాకెట్టు పండ్లుసంచులను అందజేశారు. అలాగే మన సంస్కృతి కళా సమస్త తిరుపతి ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప ఆధ్వర్యంలో మహిళలకు సేవా సర్టిఫికెట్లను అందజేశారు. మన సంస్కృతి కళాసంస్థ ప్రధాన కార్యదర్శి కళాకారులు రెడ్డప్ప మాట్లాడుతూ మన తిరుపతి పట్టణంలో మన మంచి మహిళలను గుర్తించి వారిని సన్మానించడం ఆనందంగా ఉందని అందుకు సహకరించిన టిడిపి బీసీ నాయకులు సమాజ సేవా దృక్పథం కలిగిన జాతీయ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం కు కృతజ్ఞతలు తెలిపారు . అలాగే ఈ కార్యక్రమము మనదిగా భావించి విచ్చేసిన మహిళా మణులకు మా ఈ సంస్థచే సన్మానించడం ఆనందంగా ఉందని అందుకు మీ అందరి సహకారంతో సభను విజయవంతం చేసినందుకు ఆనందిస్తున్నామని సంస్థ ప్రధాన కార్యదర్శి కళాకారులు కలకట రెడ్డప్ప అన్నారు. సమాజ సేవకులు టిడిపి బీసీ నాయకులు జగన్నాథం మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మన తిరుపతి పట్టణంలో మనమధ్యలోని జన్మనిచ్చిడం నాతోబుట్టువులకు సన్మానించడమే అని ప్రతి మహిళలకు పసుపు కుంకుమ జాకెట్ తన ఫోన్ నెంబర్ కలిగిన సంచులను అందించి తమకు ఎటువంటి సహాయానికైనా ఆ నెంబర్కు ఫోన్ చేసి ని సందేహంగా తెలపగలరని నా సలహాలను చేతనైనంత వరకు సహాయం, చేయగలరని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి మహిళను దుశాలి వాళ్ళ కప్పి ఘనంగా సన్మానించి వారిలో మరింత సేవాస్ఫూర్తిని కలగజేసినందుకు ఆనందంగా ఉందన్నారు. అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గిరిజ సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలకు ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలలో భాగంగా కొన్ని సూచనలను తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకై కళాకారులచే నాటక ప్రదర్శన ద్వారా అక్కడున్న మహిళలను కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు శాంబోలా హరి, రవి, మంగమ్మ, సురేష్, ప్రభావతి సహాయ ప్రాజెక్టు డైరెక్టర్, నాగమణి విజయలక్ష్మి పద్మశ్రీ, రుక్మన్ రెడ్డి శ్రీలేఖ నిర్మల ఉమాదేవి డాక్టర్ భార్గవి, రోహిత్ అలాగే ప్రభుత్వ పాఠశాలలో అలాగే ప్రైవేట్ సంస్థల్లో పని చేయు మహిళలు సమాజ సేవకులు పాల్గొన్నారు.





## గ్రామాలకే పరిమితమా... పూర్తి మమ్మతులు చేయరా..!

(మొదటిపేజీ తరువాయి)

మంత్రంగా మరమ్మతులు చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. గ్రామాల దగ్గర మరమ్మతులు చేస్తున్నా మిగిలిన రహదారి చేయక పోవడంతో ఈ రహదారిపై జాతరకు ఎలా వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు. మిగిలిన రహదారిపై కూడా మరమ్మతులు చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు. దీనికితోడు నెల్లూరు నుంచి ముత్తుకూరు మీదుగా జాతర గ్రామానికి వచ్చే రహదారి కూడ తీవ్రంగా దెబ్బతిని ఉంది. దీని మరమ్మతులు కూడ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఆర్‌అండ్‌బి ఇఇ రామాంజనేయులుని వివరణ కోరగా గ్రామాలు మినహా మిగిలిన రహదారిపైనా గుంటలు ప్యాచ్ పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే గుత్తేదారుతో మాట్లాడినట్లు పేర్కొన్నారు.



## నాయుడుపేటకు చేరుకున్న కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సైకిల్ ర్యాలీ




**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** భారతదేశంలో అత్యున్నత ప్రమాణాలు గల భద్రతను అందిస్తున్న పారామిలటరీ దళం అయినటువంటి కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సిఐఎస్‌ఎఫ్) సైకిల్‌ర్యాలీ ఆదివారం సాయంత్రం నాయుడుపేటకు చేరుకుంది. సైకిల్ ర్యాలీ టీమ్‌కు నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు ఘనస్వాగతం పలికారు. సురక్షిత తీరం సమృద్ధి భారత్‌లో భాగంగా 6వేల కిలో మీటర్ల మేర సముద్రతీర ప్రాంత ప్రజలకు మాధవద్రవ్యాలు, ఆయుధాలు తదితర వాటిపై అవగాహన కల్పించేలా సిఐఎస్‌ఎఫ్ జవాన్‌లు పశ్చిమ బెంగాల్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన సైకిల్‌యాత్ర ఆదివారం నాయుడుపేటకు చేరుకుంది. ఈ సైకిల్ యాత్రకు నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు, అర్బన్ సీఐ బాబి, ఎస్ఐ ఆదిలక్ష్మిలు పట్టణంలోని బిరదవాడ జాతీయ రహదారి వద్ద ఘనస్వాగతం పలికారు. శ్రీనివాసపురం సమీపంలోని వాసమ్మ ఆలయం వద్ద వీరికి విడిది ఏర్పాటు చేశారు. డిప్యూటీ కమాండెంట్ దిలీప్‌కుమార్ ప్రభాకర్ మాట్లాడుతూ సురక్షిత తీరం సమృద్ధి భారత్‌లో భాగంగా 6వేల కిలో మీటర్ల మేర సముద్రతీర ప్రాంత ప్రజలకు మాధవద్రవ్యాలు, ఆయుధాలు తదితర వాటిపై అవగాహన కల్పించేలా 60మంది బృంద సభ్యులతో కలిసి ఈ సైకిల్ యాత్రను చేపట్టినట్లు తెలియజేశారు. సోమవారం సైకిల్ యాత్రను తిరిగి ప్రారంభించనున్నట్లు వారు వెల్లడించారు.

**సైకిల్‌ర్యాలీ నేపథ్యం...** భారత దేశంలో ప్రభుత్వ ప్రైవేట్ పారిశ్రామిక భద్రతా దృష్ట్యా 1969 మార్చ్ 10న కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సిఐఎస్‌ఎఫ్)ను కేంద్ర ప్రభుత్వము ఏర్పాటు చేసింది. 1969 నుండి సుమారు 2 లక్షల పైగా సిఐఎస్‌ఎఫ్ సిబ్బంది, దేశం నలుమూలలా అంతర్గత పరిరక్షణలో ప్రముఖపాత్ర వహిస్తూ, దేశం మొత్తంలో 25 రాష్ట్రాలలో, 358 పైగా యూనిట్లలో అనునిత్యం కోట్ల మంది ప్రజల సురక్షిత ప్రయాణాలకు, లక్షల కోట్ల ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను కాపాడుతూ దేశ శాంతిభద్రతలలో ముఖ్యపాత్ర వహిస్తూ 10.03.2025 నాటికి సిఐఎస్‌ఎఫ్ గౌరవప్రదంగా తన 55 సుదీర్ఘ వసంతాలు పూర్తి చేసుకుని, 56వఏట అడుగుపెడుతున్న సందర్భంగా "సురక్షిత తీరం సమృద్ధి భారత్" పేరుతో దేశంలో 6వేల కిలో మీటర్లకు పైగా సముద్రపు తీరప్రాంత ప్రజలలో, దేశ భద్రత సమైక్యతను పెంపొందిస్తూ, దేశ, రాష్ట్ర, జిల్లా ప్రజల్ని, కేంద్ర పారిశ్రామిక భద్రతా సిబ్బందితో మమేకం చేస్తూ సిఐఎస్‌ఎఫ్ టీమ్ సైకిల్ ర్యాలీను నిర్వహించాలని భావించి ఈ నెల 7న పశ్చిమ బెంగాల్లోని బఖ?లి నుండి తమిళనాడులోని కన్యాకుమారి వరకు సముద్రతీర ప్రాంతం గుండా 60 మంది సభ్యులతో సైకిల్ ర్యాలీను ప్రారంభించడం జరిగింది. భారత దేశంలో అత్యున్నత ప్రమాణాలు గల భద్రతను అందిస్తున్న పారామిలటరీ దళం అయినటువంటి సిఐఎస్‌ఎఫ్ ఈ మహోన్నత ఆశయం గల సైకిల్ ర్యాలీను నిర్వహించడం, తద్వారా భారతీయ యువతను దేశ భద్రతలో భాగం చేయడంతో పాటు దేశ ఆర్థిక అభివృద్ధి రక్షణలో మన సైనికుల నిబద్ధత, అకుంఠిత దీక్షను పెంపొందించడం. మార్చి 23 నుండి మార్చ్ 24, 2025 నాయుడుపేట మీదుగా కన్యాకుమారి వైపు సిఐఎస్‌ఎఫ్ టీం సైకిల్ ర్యాలీ కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు, అర్బన్ సీఐ బాబి, ఎస్ఐ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



## రాంగ్ రూట్ ప్రయాణాలు ప్రాణసంకటాలు..

### తిరుపతి జిల్లా ఎస్పి వి.హర్షవర్ధన్ రాజు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వ్యాప్తంగా రాంగ్ రూట్స్‌లో వెళ్ళుతున్న వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు పోలీసులు, ప్రజల భద్రతే.. మా భాద్యత అనే నినాదంతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ముందుకు వెళ్ళుతున్నారు. ఇక మీదట రాంగ్ రూట్ లో వెళ్ళితే ఆఫీస్‌కు దగ్గరగా ఉంటుంది. రాంగ్ రూట్‌లో వెళ్ళితే ఇంటికి తొందరగా చేరుకుంటాము. కాని దాని వల్లన మీతో పాటు మీ తోటి ప్రయాణికులకు తీవ్రమైన ఇబ్బందులు కల్పిస్తున్న విషయం మార్చిపోకండి. మనకు సమయం కలిసివస్తుందని వెంటనే రాంగ్ రూట్ ఎంచుకోవడం వల్లన మనం మర్చిపోలేని తప్పుగా ఒక్కోసారి మిగిలిపోతుంది.రాంగ్ రూట్‌లో వెల్లడం వల్లన మన కుటుంబంతో పాటు మీకు తెలియకుండా మరో కుటుంబం కూడా రోడ్డున పడుతుంది. రాంగ్ రూట్‌లో వెళ్ళుతున్న వారిపై తిరుపతి జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది కఠినంగా వ్యవహరిస్తున్నారు. పోలీసులు జరిమానాలు వేస్తున్నాం మనుకుంటున్నారే కాని పోలీసు వారు ఎందుకు జరిమానాలు వేస్తున్నారు. ఇది ఎవరి కోసం చేస్తున్నారో ఒక్కసారి ప్రజలు అలోచించడి. జరిమానాలు వేసి డబ్బులు వసూళ్ళు చేయడం పోలీసుల ఉద్దేశం కాదని ప్రజల ప్రాణాలను, మా ప్రాణాలుగా కాపాడుకోవడం పోలీస్ ముందున్న లక్ష్యంమని ఇప్పుడికైన ప్రతి ఒక్కరూ... ఇది గమనించి రాంగ్ రూట్‌లో వెల్లడం మానుకొని పోలీస్ వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.





## విజలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడుగా సురేంద్ర

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు డివిజన్ లెవెల్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడుగా సురేంద్రను నియమించారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ సిఫార్సు మేరకు ప్రభుత్వం నియమించింది. సురేంద్ర మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడుగా మరోసారి అవకాశం కల్పించిన శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దళితులపై అఘాయిత్యాలు, దౌర్జన్యాలపై తనవంతు పోరాటం ఉంటుందన్నారు.



## బీజేపీ కార్యక్రమాలపై జిల్లా పార్టీలో సమీక్ష

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలపై జిల్లా పార్టీ భాధ్యులతో



సమీక్ష నిర్వహించినట్లు బిజెవైఎం రాష్ట్ర నాయకులు గిద్దలూరు మనోజ్ కుమార్తెలిపారు. ఆదివారం తిరుపతి జిల్లా కార్యాలయంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్‌ని కలిశారు. పార్టీలో రాబోవు కార్యక్రమాలు, సంస్థాగత విషయాల గురించి చర్చించారు. పార్టీ బలోపేతానికి బీజేవైఎం తరపున కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం గూడూరు నగర అధ్యక్షులు శివశంకర్ బీజేవైఎం నగర ప్రధాన కార్యదర్శి ప్రణయ్ బిజెపి తిరుపతి అసెంబ్లీ కో కన్వీనర్ నాదముని పాల్గొన్నారు.

## సబ్సిడీ గడ్డి విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** సబ్సిడీ గడ్డి విత్తనాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ అన్నారు. ఆయన ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని పాడి ఆవులకు గడ్డి కొరత రాకుండా చేసేందుకు మండలానికి 5500 కిలోల జొన్న విత్తనాలు, 5000 కిలోల మొక్కజొన్న విత్తనాలు పశుగ్రాసం కోసం పాడి రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. విత్తనాలను 75శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తామన్నారు. జొన్న విత్తనాలు రూ.92 ధర ఉండగా సబ్సిడీతో కిలో రూ.23లకే ఇస్తామన్నారు. అలాగే మొక్కజొన్న విత్తనాలు రూ.68 ఉండగా సబ్సిడీతో రూ.17లకే ఇస్తామని తెలిపారు. వ్యవసాయ భూములలో వ్యవసాయ బోర్లు కలిగిన వారు గడ్డి విత్తనాలు సాగు చేయాలన్నారు. గడ్డి విత్తనాలను రైతు సహాయ కేంద్రాలలో సోమవారం నుంచి పంపిణీ చేస్తామని తెలిపారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, రేషన్ కార్డు తీసుకొని రావాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో అంజుమాన్ కమిటీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో



తంబాలపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ విందుకు మా అన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మిథున్ రెడ్డి రావాల్సి ఉండగా కొన్ని అనివార కారణాలవల్ల రాలేకపోయారు అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సరుకులు పంపిణీ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి హెల్పింగ్ హాండ్స్ సంస్థ రంజాన్ సందర్భంగా దివ్యాంగులకు ప్రతినెల ఇచ్చేసరుకులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి డిఎస్పి కె నరసింహమూర్తి. వన్టౌన్ సిఐ గోపి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మా తల్లిదండ్రులు చాలా దూరంగా ఉన్నారని మిమ్మల్ని చూస్తుంటే మా తల్లిదండ్రులు చూసినట్లుగా ఉందని మీకు ఎప్పుడు ఏఆపద వచ్చినా మేము ముందు ఉంటామని ప్రతి ఒక్కరికి ఈ మునీర్ బాయ్ లాగా సేవాభావం ఉంటే మన దేశం చాలా ముందుకి వెళుతుందని మునీర్ భాయ్ సేవలను కొడియాడారు. ఈ కార్యక్రమంలో గరికపాటి రమేష్ బాబు. గుమ్మల రాజేశ్వరరావు, కంట ఉదయ్, హరి, బాబా ఫరీద్ పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి: ఎమ్మెల్యే

**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో గత రెండు రోజులుగా 24వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి హాజరైనారు. ఆయనకు మదర్ తెరిసా కళాశాల యాజమాన్యం ఎం రవీంద్రబాబు, చైర్మన్ ఎంఆర్ సునీల్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మదర్ తెరిసా కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలని సూచించారు. విద్యార్థులు నైపుణ్యాభివృద్ధితో ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.



## తిరుపతిలో సెంచురీ మ్యాట్రెస్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్ ఆవిష్కరణ

### ప్రారంభించిన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** 35 సంవత్సరాలకు పైగా గొప్ప వారసత్వాన్ని కలిగి ఉన్న భారతదేశపు స్లీప్ స్పెషలిస్ట్, సెంచరీ మ్యాట్రెస్ ఆధ్వర్యంలో తిరుపతిలోని మంగళం రోడ్‌లో అత్యాధునిక ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను ఘనంగా ప్రారంభించినట్లు సగర్వంగా ప్రకటించింది. 2100 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ కొత్త స్టోర్‌ను సెంచరీ మ్యాట్రెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉత్తమ్ మలాని, తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, ఎడిఫై స్కూల్ డైరెక్టర్–ప్రణీత్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ ప్రణీత్ పెనుమడు, టీటీడీ ఎంపీ కో–ఆప్–బ్యాంక్ అధ్యక్షుడు ఆర్. కిషోర్ కుమార్‌లు ప్రారంభించారు. వినియోగదారులు తమ నిద్ర ప్రమాణాలను ఎలా అనుభవించాలో, ఎలా ఎంచుకోవాలో పునర్నిర్వచించాలనే లక్ష్యంతో సెంచరీ మ్యాట్రెస్ రిటైల్ గమ్యస్థానంగా ఈ ప్రత్యేకమైన ప్రారంభం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ ప్రారంభోత్సవంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తిరుపతిలో ఇంతటి ఉన్నతమైన అనుభవం కలిగిన స్టోర్ సెంచరీ మ్యాట్రెస్‌ను ప్రారంభించడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. సెంచరీ మ్యాట్రెస్‌ల బృందానికి హృదయపూర్వక అభినందనలు. ఈ బ్రాండ్ నిర్మించిన వారసత్వం, వారి నైపుణ్యంతో తిరుపతికి చెందిన అనేక మంది ఔత్సాహికులను ఆకర్షించే ఈ స్టోర్‌కు నేను హామీ ఇవ్వగలను, అంతేకాకుండా సెంచరీ మ్యాట్రెస్‌లు తమ కస్టమర్లకు అత్యుత్తమ అనుభవాన్ని అందించడంలో ప్రత్యేకంగా నిలుస్తాయని నేను నమ్ముతున్నాన"ని పేర్కొన్నారు.

**ప్రత్యేక లాంచ్ ఆఫర్లు...** తిరుపతి సెంచరీ మ్యాట్రెస్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్ – న్యూ నాగసాయి ఫర్నిచర్ యొక్క గొప్ప ప్రారంభోత్సవంలో భాగంగా రెండు అద్భుతమైన లాంచ్ ఆఫర్‌లను అందిస్తుంది. సెంచరీ మ్యాట్రెస్‌లు రూ.64,999లు విలువైన ఫర్నిచర్ కొనుగోలుపై 1 గ్రాముబంగారునాణెం ఉచితం, సెంచరీమ్యాట్రెస్‌లు రూ.99,999లు విలువైన ఫర్నిచర్ కొనుగోలుపై 1.5–టన్ను సామర్థ్యమున్న 3–స్టార్ ఉచితం.ఈ పరిమిత–కాల ఆఫర్‌లు అందరికీ ప్రీమియం స్లీప్ సొల్యూషన్‌లను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, వారి నిద్ర నాణ్యతను మెరుగుపరచడానికి రూపొందించబడ్డాయి.

సెంచరీ మ్యాట్రెస్‌లు నిద్రలోని ప్రతి అంశాన్ని సౌకర్యవంతంగా, ఉత్తేజపరిచేలా చేస్తాయి. ప్రధానంగా తిరుపతి స్టోర్ పర్యాటకులకు దృఢమైన నెకిపిల్లో పరుపులకు సరిపోయేలా తయారు చేసిన దిండులతో విస్తృత శ్రేణిస్లీప్ యాక్సెసరీలను అందిస్తుంది. సెంచరీ నుండి వచ్చే మ్యాట్రెస్ టాపర్లు అదనపు మెత్తదనాన్ని అందిస్తాయి. సెంచరీ మ్యాట్రెస్సెస్ 4500 డీలర్లు, 450 ప్రత్యేక బ్రాండ్ స్టోర్‌లతో 18 రాష్ట్రాలలో బలమైన ఉనికిని ఏర్పరచుకుంది. దీనికి హైదరాబాద్, భువనేశ్వర్‌లలో తయారీ ప్లాంట్లు, పూణే, బెంగళూరు, వరంగల్, వైజాగ్, విజయవాడ, కర్నూలు, సంబల్‌పూర్‌లలో కంపెనీ నిర్వహించే సేల్స్ డిపోలు, దక్షిణ, తూర్పు, పశ్చిమ భారతదేశంలో సేల్స్ కార్యాలయాలు ఉన్నాయి.

## పేద ముస్లింలకు రంజాన్ కిట్లు

**గూడూరు, మేజర్‌న్యూస్:** రంజాన్ పర్వదినం సందర్భంగా షాది మంజిల్ నందు మహమ్మదీయ వెల్ఫేర్ నెట్వర్క్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పేదముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. నెట్వర్క్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ గత 16 సంవత్సరముల నుండి సంస్థ ద్వారా నిరుపేద ముస్లింలకు, పేద విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. నియోజకవర్గ మసీదుల ముతవల్లి కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం మాట్లాడుతూ రంజాన్ పండుగను ఆధ్యాత్మికతతో సంతోషంగా ముస్లింలు జరుపుకుంటారని, రంజాన్ పండుగ నిమిత్తమై కిట్లను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం పెద్ద మసీదు ఇమామ్ హారున్ దువాతో ప్రారంభమైనది. నెట్వర్క్ సభ్యులు షేక్ రఫీ, షేక్ బాబర్, అన్వర్, గోల్డ్ నాజర్, అలీ హుస్సేన్, ఓడూరు నాజర్, నజీమ్, అప్సరా కరీముల్లా, లలితా మెడికల్స్ యూసుఫ్ హుస్సేన్, షఫీ మౌలానా, చాన్ బాషలు పాల్గొన్నారు.






## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులో ఎస్ఏఎస్‌సి ఈఎఫ్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. వివరాల్లోకి వెళితే 1999–2004 సంవత్సరం మధ్యలో 10తరగతి చదివినా వివిధ ప్రాంతలలో, వివిధ రంగాలలో రానిస్తూ వారిదైనా శైలిలో ఆనాటి మరుపురాని గుర్తులు ను నెమరి వేసుకుని వకరికి వకరు ఆలింగానం చేసుకున్ని సంబరాలులో మునిగితేలారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాని, మా ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ముఖ్యంగా రాష్ట్రాలలో, విదేశాలలో వివిధ రంగాలలో ఉద్యోగాలు చేస్తున్న వారు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల సంతోషం వ్యక్తపరిచారు. అనంతరం పూర్వ విద్యార్థులందరూ కలిసి పాఠశాలకు బహుమతి అందజేసి ప్రతి ఉపాధ్యాయులకు శాలువా కప్పి పూలమాలు వేసి విద్యార్థులు ఘనంగా చేపట్టారు, అనంతరం విద్యార్థులు తేనేటి విందు ఉపాధ్యాయులు తో కలిసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రామ్‌చరణ్ జన్మదినం సందర్భంగా రక్తదానం

**గూడూరు, మేజర్‌న్యూస్:** రక్తదానం ప్రాణదానంతో సమానమని జనసేన పార్టీ లీగల్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. ఆదివారం ఉదయం అఖిల భారత చిరంజీవి యువత పిలుపు మేరకు ఈనెల 27న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మెగాబ్రదర్స్ సేవాసమితి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సహకారంతో గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సినీ హీరోల అభిమానులను సేవా కార్యక్రమాల వైపు మళ్లించిన ఘనత పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవిదేనని, రక్తదానం వల్ల ప్రమాదాల్లో గాయపడ్డ వారిని, అత్యవసర సమయాల్లో క్షతగాత్రుల ప్రాణాలను కాపాడగలిగిన వారు అవుతామని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓసి కె మోహన్, సాయి, రాకేష్, ఓంకార్, ఇమ్రాన్, సనత్, షఫీ,నవీన్, ముత్యాలు, భాస్కర్, కార్తిక్, రవి, మహేశ్, సునీల్, గురు, అను, చరణ్, మధు, శివాజీ, తిరుపాలు, మహేష్, మనోజ్, మస్తాన్, శ్రీను, వినయ్, శంకర్ మెగా ఫ్యామిలీ అభిమానులు, జనసైనికులు పాల్గొన్నారు.



# 25న శ్రీవారి ఆలయంలో
# కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 30న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మార్చి 25వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. మార్చి 25న ఉదయం 6 నుండి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పుతారు. శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

**వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు.....**

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా మార్చి 25న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. 24వ తేది ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని తెలియజేయడమైనది.

## బ్రాహ్మణలను ఎన్డీఏ ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుంది : ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బ్రాహ్మణలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఆలయాల ట్రస్ట్ బోర్డుల పాలకమండళ్ళ నియామకంలో అర్చకుడితోపాటు ఒక బ్రాహ్మణున్ని నియమిస్తామని ఆయన తెలిపారు. ఏపి బ్రాహ్మణ, అర్చక, పురోహిత సంక్షేమ సేవా సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యవర్గ సమావేశం శ్రీనివాసమంగాపురంలోని ఓ సత్రంలో జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టిటిడి ట్రస్ట్ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డిలు పాల్గొన్నారు. కపిలతీర్థం వద్ద అపరకర్మలు నిర్వహించేందుకు ఇబ్బందులు ఉన్నాయని తన దృష్టికి తీసుకురాగానే టిటిడి, అటవీ అధికారులతో మాట్లాడి పరిష్కరించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. శాశ్విత అపరకర్మ భవన్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. గత ప్రభుత్వంలో ఎన్నో ఆలయాలపై దాడులు జరిగాయని కానీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అటువంటి ఘటనలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. యువగళంలో యువనాయకులు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించిన విధంగా వేద విద్యను అభ్యసించిన బ్రాహ్మణ నిరుద్యోగులకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతిని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. భగవంతునికి భక్తునికి మధ్య వారధి అర్చకులని టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి చెప్పారు. దూపదీప నైవేద్యానికి నోచుకోలేని ఆలయాల కోసం టిటిడి ప్రత్యేక నిధి ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆలయాల నిధులను ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని ఇదే తన అభిమతమని ఆయన చెప్పారు. నూతన పంచాంగాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపి బ్రాహ్మణ, అర్చక, పురోహిత సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూర్వాశుల రామస్వామి, ప్రధానకార్యదర్శి ములుగు కిరణ్ కుమార్, మల్లెం రంగనాథ శర్మ, శీను స్వామి, కాకుమాను సిద్ధాంతి, కోడూరు గౌతమ్ శర్మ, ఆలూరు సాయి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మూలన పడ్డ రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్న చంద్రబాబు : ఎమ్మెల్యే అమర్



**పలమనేరు మేజర్ న్యూస్ :** ఓ వైపు సంక్షేమం... మరోవైపు అభివృద్ధి చేపడుతూ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడం జరుగుతోందని ... దీంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా మంది ముందుకోస్తున్నారని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యుల నియోజకవర్గ స్థాయి సమావేశంలో పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ కార్డులను క్లస్టర్ వారీగా ఆయన అందజేశారు. అంతకు ముందు పార్టీ నాయకులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చంద్రబాబు పరిపాలన దక్షతతో రాష్ట్రం ముందుకు సాగుతుందని ఇచ్చిన హామీలు, చెప్పిన అభివృద్ధి తప్పకుండ జరిగి తీరుతుంది అయితే అందుకు ఇంకొంత సమయం పడుతుందన్నారు. కాబట్టి నాయకులుకార్యకర్తలు ఎవరు నిరాశకు గురుకావద్దని భరోసా కల్పించారు. సభ్యత్వ కార్డులు ప్రతి సభ్యులకు చేర్చాల్సిన బాధ్యత యూనిట్, క్లస్టర్, బూత్ ఇంచార్జిలతో పాటు సోసియల్ మీడియా ఇంచార్జిలదేనని తెలిపారు. పార్టీ నిర్మాణంలో భాగంగా ప్రతి 60 మంది ఓటర్లకు ఇద్దరు కుటుంబ సాధికార సభ్యులను నియమించేలా కొత్త విధానాన్ని తీసుకురావడం జరిగిందని ....పార్టీలో ఏ పదవికి గానీ, ప్రభుత్వ నామినేటెడ్ పదవులకు గానీ కుటుంబ సాధికారిక సభ్యులుగా ఉన్న వారినే ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని వివరించారు. అర్హులైన పేదలను గుర్తించి గృహ నిర్మాణ పథకం ద్వారా దరఖాస్తూ చేయించాలని సూచించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో గ్యాస్ సిలిండర్ లు అందించామని మే నుంచి తల్లికి వందనం కార్యక్రమం చెపట్టబోతున్నాం. అలాగే ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నామన్నారు. అదే విధంగా పీజు రీఎంబర్స్ మెంట్ అందించనున్నం. కొత్త పెన్షన్ లను మంజూరు చేయబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం నిర్వాకం కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉంది. కాబట్టి పరిస్థితులను అర్థం చేసుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సమయాత్తం కావాలన్నారు. ప్రజలతో మమేకమై ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఆర్వి బాలాజీ, రామచంద్రనాయుడు, రంగనాథ్, కిషోర్ గౌడ్, ఆనంద్, నాగరాజ్ రెడ్డి, కుట్టి, విజయభాస్కర్ రెడ్డి, బ్రహ్మయ్య, ఖాజా, సుబ్రహ్మణ్యం గౌడ్, గిరిబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

**– చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నేడు చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఉ.9 గం.కల్లా తప్పక హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీని తో పాటు నియోజక వర్గ, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

**– చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు**



**చిత్తూరు క్రైమ్, మేజర్ న్యూస్:** నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను చిత్తూరు నగరంలోని స్థానిక పోలీసు ఏ ఆర్ కార్యాలయం నందు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. కావున జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలను పరిష్కరించ కోదలిచిన వారు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో ఫిర్యాదులను సమర్పించి తమ సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ఎస్పీ ఓ ప్రకటనలో తెలియజేశారు.

# చంద్రగిరిలో వైభవంగా జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కేంద్రకార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కార్యదర్శులు తాతంశెట్టి నాగేంద్ర, ఆకే పాటిసుభాషినిపాల్గొన్నారు. ఈ క్రమంలో చంద్రగిరి బైపాస్ రోడ్ లోని నాగాలమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి, బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం టవర్ క్లాక్ కూడలిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించి, అనంతరం చంద్రగిరి కొత్తపేట బస్టాండ్ పరిధిలో జనసేన పార్టీ కార్యాలయం ఆవరణములో పార్టీ జెండాను ఆవిష్కరించి, జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూదేశంలోనే 100 శాతం స్ట్రైక్ రేట్ ఏకైక పార్టీ జనసేన పార్టీ అని, కుల, మత, వర్గ విభేదాలు విడిచి కూటమిగాప్రజాసమస్యలనీపరిష్కారించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకోసంకసరత్తుమొదలుపెట్టాలని, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సహకారంతో సమస్యలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనితెలిపారు. అనంతరంకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూచంద్రగిరి ఇన్చార్జ్ దేవర మనోహర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ప్రారంభించడం శుభపరిణామం అని, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు దేవర మనోహర్ లాంటి నేతకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ అధికారం కోసం కాదు ఆశయ సాధన కోసం పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని అన్నారు. ప్రజల తరపున ప్రజాసమస్యల పోరాటానికి నడుం బిగించారని, 2014లో ఒక్కడితో మొదలైన ప్రస్థానం రాష్ట్రంలో, దేశంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడానికి కారణమయ్యారని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ మాట్లాడుతూ చంద్రగిరిలో జనసేన పార్టీ బలోపేతం కోసం కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ,ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమస్యలకు పరిష్కారం చూపాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారని, ఇది కూటమి ప్రభుత్వం.. అధికారులందరూ కూటమి నేతలను గౌరవిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు మేడసాని పురుషోత్తమ నాయుడు, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి దొడ్ల కరుణాకర్ రెడ్డి, హరి, జనసేన తిరుపతి పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సంజీవినిహరి, వెంకటేష్ రాయల్, జశ్వంత్ రాయల్, పెద్ద ఎత్తున వీర మహిళలు జనసైనికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# జగన్ పాలనలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

**- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** వైకాపా వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం అయిందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్ తెలిపారు. ఆదివారం నగరం లోని స్థానిక జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో సురేంద్ర కుమార్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ పాలనలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నాశనం చేశారని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించి సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ కు నిధులు విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు.ఫీజు రియంబ ర్స్మెంట్ కు నిధులను ఇవ్వకపోవడంతో కళాశాలల యాజమాన్యం విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా , హాల్ టికెట్లు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు గురి చేశారని, వైకాపా ప్రభుత్వం గద్దె దిగే సమయానికి రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రూ . 2,832 కోట్లు, వసతి దీవెన బకాయిలు రూ.989 కోట్లు , పీజీ ఫీజు బకాయిలు రూ. 450 కోట్లు మొత్తం రూ .4271 కోట్లు రూపాయలను బకాయిలుగా ఉన్నాయాని, వైకాపా ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ భవనాలకు రంగులు వేయడానికి రూ . మూడు వేల కోట్లు, విద్యార్థుల ట్యాబుల పేరుట రూ 1200 కోట్లు, విద్యా కానుక పేరిట రూ 400 కోట్లు ఖర్చు చేసి అందులో పెద్ద మొత్తంలో దోపిడీ చేశారని, అయితే విద్యార్థులకు ఫీజు బకాయిలు రూ 4,271 కోట్లు మాత్రం విడుదల చేయకుండా వెళ్లడం జరిగిందని, నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మార్పులుకు శ్రీకారం చుట్టి విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి చర్యలు తీసుకోవడం ప్రారంభిం చారన్నారు. పీజు బకాయిలను క్రమబద్ధీకరించడానికి చర్యలు తీసుకొని జనవరి నెలలో రూ . 788 కోట్లు,మార్చిలో ఇటీవల రూ .600 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని,మరో రూ 400 కోట్ల రూపాయలను త్వరలో విడుదల చేయనున్నారన్నారు. ఫీజు బకాయిలతో సర్టిఫికెట్లు రాకుండా ఇబ్బంది పడుతున్న సుమారు పది లక్షల మంది విద్యార్థులకు సర్టిఫికెట్ లు ఇప్పించడానికి నారా లోకేష్ చర్యలు తీసుకోవడం జరిగిందని, 2014 19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో 16 లక్షల మందికి ఫీజు రియంబర్స్మెంట్ చేస్తూ ఐదు సంవత్సరాలలో రూ .10,136 కోట్లు రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వ పాలనలో నారా లోకేష్ విద్యార్థులకు అండగా, తోడుగా ఉంటూ ఫీజు బకాయిలను విడుదల చేస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి , విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి ఎప్పటికప్పుడు స్టేట్ హోల్డర్స్ తో చర్చలు జరుపుతూ మార్పులు తీసుకు రావడం జరుగుతున్నదని తెలిపారు.



## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించి అభినందించిన ఎమ్మెల్యే

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు బార్ సోసియేషన్ అధ్యక్షుడిగా ఎల్. భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగాపలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమర్నాథ్ రెడ్డి కార్యాలయంలో ప్రత్యేకంగా ఎమ్మెల్యేను నూతన కమిటీ సభ్యులు అభినందించారు. అనంతరం ఎల్.భాస్కర్ కు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... లాయర్లకు తన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పలమనేరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. భాస్కర్, గౌరవ అధ్యక్షులు కె. లక్ష్మీపతి,కార్యదర్శి బర్కత్, ఉపాధ్యక్షులు షేక్ షరీఫ్, చంద్రశేఖర్, సహ కార్యదర్శి జి. ఆర్. రవి, కోశాధికారి ఫామిద్ బాషా, స్పోర్ట్స్ కార్యదర్శి రంజిత్ షా, లేబ్రరీ సెక్రటరీ ఇబ్రహీం బాషా, సీనియర్ న్యాయవాదులు భగీరథ కుప్పరాజు, ఎస్. రెడ్డెప్పశెట్టి, రాజా రెడ్డి, కె.జగదీశ్, ఎస్.లక్ష్మణ్ రెడ్డి, ఇ. కృష్ణ, ఎన్. నారాయణ రెడ్డి, పి. ఆర్.లోకేష్, ఆరిఫుల్లా ఖాన్,బి.గిరీష్, రాజు, రాజీవ్ గాంధీ, రాజశేఖర్, సుబ్బారామయ్య, సంధ్య, పుష్పాంజలి, చాందిని పలువురు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఓజిలి కుచేరుకున్న కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సైకిల్ ర్యాలీ



**ఓజిలి, మేజర్‌న్యూస్:** భారతదేశంలో అత్యున్నత ప్రమాణాలు గల భద్రతను అందిస్తున్న పారామిలటరీ దళం అయినటువంటి కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సిఐఎస్ఎఫ్) సైకిల్ ర్యాలీ ఓజిలి సాయంత్రం ఓజిలి కిచేరుకుంది. సైకిల్ ర్యాలీ టీమ్ కు ఓజిలి ఎస్సై కె స్వప్న, పోలీస్ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. సురక్షిత తీరం సమృద్ధి భారత్‌లో భాగంగా 6వేల కిలో మీటర్ల మేర సముద్రతీర ప్రాంత ప్రజలకు మాధవద్రవ్యాలు, ఆయుధాలు తదితర వాటిపై అవగాహన కల్పించేలా సిఐఎస్ఎఫ్ జవాన్‌లు పశ్చిమ బెంగాల్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన సైకిల్ యాత్ర ఆదివారం ఓజిలి చేరుకుంది. ఈ సైకిల్ యాత్రకు ఓజిలి ఎస్సై కె స్వప్న. పోలీస్ సిబ్బంది ఓజిలి హైవే జాతీయ రహదారి వద్ద ఘనస్వాగతం పలికారు. ఓజిలి హైవే జాతీయ రహదారి వద్ద వీరికి విడిది ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమాండెంట్ దిలీప్‌కుమార్ ప్రభాకర్ మాట్లాడుతూ సురక్షిత తీరం సమృద్ధి భారత్‌లో భాగంగా 6వేల కిలో మీటర్ల మేర సముద్రతీర ప్రాంత ప్రజలకు మాధవద్రవ్యాలు, ఆయుధాలు తదితర వాటిపై అవగాహన కల్పించేలా 60మంది బృంద సభ్యులతో కలిసి ఈ సైకిల్ యాత్రను చేపట్టినట్లు తెలియజేశారు. సోమవారం సైకిల్ యాత్రను తిరిగి ప్రారంభించనున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ విద్యకు ప్రాధాన్యం : డిఎంహెచ్ఓ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి సమాజంలో నర్సింగ్ విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని తిరుపతి డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా: బాలక్రిష్ణ నాయక్ తెలిపారు.తిరుపతి సమీపంలోని మల్లం గుంట వద్దగల వాగ్దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో ఆదివారం లాంప్ లైటింగ్ సెరిమొని-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక ఓ ప్రైవేటు హోటల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి డిఎంహెచ్ఓ డా:బాలక్రిష్ణ నాయక్ మాట్లాడుతూ.. ఆరోగ్య సంరక్షణ రంగంలో నర్సింగ్ అనేది ఒక ముఖ్యమైన విభాగమని వివరించారు.రోగుల వ్యాధి నివారణ, ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మానసిక ధైర్యాన్ని పెంపొందించడం కోసం నర్సింగ్ విద్యార్థులు కృషి చేయాలన్నారు.నర్సింగ్ విద్యార్థులు ఫ్లోరెన్స్ నైటింగేల్, మదర్ థెరిస్సా సేవలను ఆదర్శంగా తీసుకొని సమాజంలోని పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు.నేటి సమాజంలో నర్సింగ్ పూర్తయిన విద్యార్థులకు దేశ,విదేశాల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు,బోధనా కళాశాలల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలియజేశారు.కాగా,ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఈనెల 17 నుంచి 20వ తేది వరకు విద్యార్థులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డిఎం హెచ్ఓ బాలక్రిష్ణ నాయక్ చేతులమీదుగా జ్ఞాపికలు,ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో (చంద్రగిరి) మురళీకృష్ణ,వికాస్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ దుర్గాప్రసాద్, వాగ్దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డా: కూనపల్లె లావణ్య కుమారి, పరిపాలనాధికారి తోట భార్గవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## వినాయక దేవస్థానానికి విద్యుత్ సమాగ్రి విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 21వ వార్డులో నూతనంగా నిర్మించబడుతున్న శ్రీ వినాయక ఆలయ నిర్మాణానికి సంబంధించిన విద్యుత్ సామాగ్రిని 25 వేల రూపాయలు ఖర్చుతో విరాళంగా శ్రీకాళహస్తి రెండో పట్టణ సీఐ వెంకటేశ్వర్లు, ఉసిరిపాటి శ్రీనివాసులు చేతుల మీదగా ఆలయ కమిటీ సభ్యులకు విద్యుత్ సామాగ్రిని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రముఖులు వ్యాపారవేత్తలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆలయ అభివృద్ధికి అన్ని విధాలు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య. ఆలయ కమిటీ సభ్యులు, రాజా, బాల, ప్రజా సంఘాల నాయకులు రోడ్డ గోపి, నాగరాజు బీఎస్ఎన్ఎల్ కళ్యాణ్, బాబు, మహేష్, ముని రాజా, గురు సాత్విక తదితరులు పాల్గొన్నారు.



## 25న శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారిలో ఆలయంలో ఈ నెల 25వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమం జనం నిర్వహించనున్నారు. ఆలయంలో ఈ నెల 27 నుండి ఏప్రిల్ 4వ వరకు బ్రహ్మో త్సవాలు జరుగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆన వాయితీ.ఈ సందర్భంగా మార్చి 25న తెల్ల వారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 6.30 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది.ఇందులో ఆల య ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్ర మాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

## ముంతాజ్ హెూటల్ నిర్మాణం రద్దు హర్షించదగ్గ విషయం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో ముంతాజ్ హెూటల్ నిర్మా ణం పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రద్దు చేయడం హర్షించదగ్గ విషయమని అభయ హస్త గోవిందా సేవా మండలి జగన్నాథం తెలిపారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగన్నాథంతో పాటు ఓంకార్ మీడియాతో మాట్లా డారు. ముంతాజ్ హెూటల్ నిర్మాణం పనులను రద్దు చేయడం రాష్ట్రంలోని హిందువులంతా పండుగలాగా సంతోషించదగ్గ విషయం అన్నారు. గత రెండు నెలలుగా స్వామీజీలు మఠాధి పతులు నిర్మాణాన్ని అడ్డుకోవాలని నిరసన కార్యక్రమాలు ధర్నాలు చేయడం జరిగిందన్నారు. అందుకు స్పందించి ముఖ్యమంత్రి చంద్రబాబు రద్దు చేయడం హిందువులంతా హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల 119 మందిపై కేసులు నమోదు చేశారని, వాటన్నింటినీ వెంటనే తొలగించాలని వారు కోరారు. ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతిలో మద్యం లేకుండా చేయాలని ఆ దిశగా త్వరలో ఉద్యమాలు చేపడతామని ఓంకార్ చెప్పారు. ఇప్పటికే దేశంలో దేవాలయాలు ఉన్న ప్రాంతాలలో మద్యం దుకాణాలను రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తాము చేసిన నిరసనలు ధర్నాలు ఉద్యమాలకు సహకరించిన మీడియాతో పాటు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో శ్రీనివాస్, నీలకంఠం పాల్గొన్నారు.



# ఈద్గా కమిటీ ప్రెసిడెంట్‌గా ఎస్ఎండి రఫీ



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్ న్యూస్:** తిరుపతి ఈద్గా కమిటీ కమిటీ ప్రెసిడెంట్ గా ఎస్ఎండి రఫీ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఎస్ఎండి రఫీ అందుకున్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రఫీ మాట్లాడుతూ రానున్న రంజాన్ పండుగను ఈద్గా మైదానంలో ఏర్పాట్లు పర్యవేక్షించడంతోపాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం తమ కమిటీ లక్ష్యమన్నారు. రెండు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగుతామని ఆయన చెప్పారు. తనకు ఈ పదవి రావడానికి ఎమ్మెల్యే శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, రాష్ట్ర కార్యదర్శి దంపురి భాస్కర్ యాదవ్, టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట చినబాబు, గుణశేఖర్, ఎమ్మెల్యే తనయుడు మదన్‌లకు ఈద్గా కమిటీ తరఫున తామంతా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఈద్గా కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎస్కే బాబు, చోటు సాహెబ్, అడ్వైజర్ గా కాజా మొహిద్దిన్, ఉపాధ్యక్షులు గా షాబుద్దీన్, హరూన్ భాష, అమీర్ ఖాన్, మహమ్మద్ అలీ, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అలీ, సెక్రటరీగా అబ్దుల్ మునాఫ్, మరో ముగ్గురు జాయింట్ సెక్రటరీలు, కోశాధికారిగా షేక్ శామ్ బాషా, ఏడు మంది కార్య వర్గ సభ్యులుగానియమించినట్లు రఫీ తెలిపారు.

# ప్రమాదవశాత్తు ఉపాధ్యాయుడు మృతి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోనిచిట్టతూరు గ్రామానికి చెందిన శివకేశవులు ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం బోల్తా పడి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు పచ్చకాఫలం నుంచి స్వగ్రామమైన చిట్టతూరు గ్రామానికి తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా చిట్టత్తూరు సమీపంలో ద్విచక్ర వాహనం బోల్తా పడడంతో శివ కేశవులు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతితో గ్రామంలో విషాదఛాయలు కమ్ముకున్నాయి.

# నిరక్షరాస్యత నిర్మూలనకు ఉల్లాస్ పరీక్షలు



**చౌడపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** నిరక్షరాస్యలను నిర్మూలించేందుకు ప్రభుత్వం ఉల్లాస పరీక్షలను నిర్వహిస్తోందని వెలుగు ఎపిఎం సుబ్రమణ్యం తెలిపారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని నిరక్షరాస్యులకు పరీక్షలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా గల 19 పంచాయతీల్లోని 33 కేంద్రాల్లో 365 మంది నిరక్షరాస్యులు పరీక్షలు రాసినట్లు వివరించారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా మొదటి విడత పూర్తి అయిందని రెండవ విడత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన వివరించారు.

# విద్యుత్ సమస్యలపై రెండు రోజులు పాటు సదస్సులు



**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు మండలంలో సోమ, మంగళవారం రెండు రోజులు పాటు రైతులకు, వినియోగదారులకు విద్యుత్ సమస్యలపై సదస్సు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమవారం పిచ్చాటూరు, వేలూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం గోవర్ధనగిరి, కారూరు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రైతులు, వినియోగదారులకు ఆయా సబ్ స్టేషన్ లలో సదస్సులు నిర్వహించ బడుతుందని తెలిపారు. రైతులు, వినియోగదారులు తమ సమస్యల పరిష్కారం కొరకు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఏఈ సుబ్రహ్మణ్యం కోరారు.

# 26న ముస్లీంలకు ఇఫ్తార్ విందు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ఈనెల 26వ తేదీ బుధవారం రొంపిచెర్ల మండలంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లీం సోదరులకు పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు వైఎస్ఆర్సీపీ మైనార్టీ నాయకులు అల్లాబక్షు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని రొంపిచెర్ల, ఫజులు పేట, బండకిందపల్లి, పెద్దగొట్టిగల్లు, మల్లెల కస్పా పేట, పాతపేట, గానుగ చింత, మోటుమల్లెల నగిరి లో ఉన్న ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు నిర్వహిస్తారని తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ లు ప్రతి ఏడాది ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమాన్ని ముస్లీం సోదరులు, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాంస్కృతిక



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ప్రపంచ కవిత దినోత్సవం, ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహిం చిన నగదు బహుమతి కవితా పోటీల్లో 580 మంది కవులు పాల్గొనగా సెలక్షన్ కమిటీ 14 మందిని ఎంపిక చేసింది. అందులో చిత్తూరులో విజ్ఞాన దీప్తి పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కరణం శివప్రసాద్ కన్సోలేషన్ బహుమతి గెలుచుకున్నారు. నేడు రాజమండ్రిలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్, కన్వీనర్ రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీభూషణం, నిర్వాహక కమిటీ కరణం శివప్రసాద్‌ని నగదు, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించారు. శ్రీ శ్రీ కళావేదిక చిత్తూరు జిల్లా అధ్యక్షులు కరణం గిరిబాబు, సాహితీ అభిమానులు కరణం శివప్రసాద్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వ్యాపారులు పన్ను చెల్లింపుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

## -ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఫల్గుణ కుమార్




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ తో పాటు,జీఎస్టీ చట్టాలపై అవగాహన చేసుకుని పన్నులు చెల్లించాల్సి ఉంటుందని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఫల్గుణ కుమార్ తెలిపారు.ఆదివారం నగరంలోని ఓ ప్రైవేట్ హొటల్లో కేంద్ర బడ్జెట్ లో వచ్చిన చట్టాలతో పాటు జీఎస్టీ చట్టాలపై ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్, తిరుపతి జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో 2025-26 కేంద్ర బడ్జెట్ నూతన చట్టాలు, జీఎస్టీ చట్టాలపై వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తిరుపతి జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడు కెవి.చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఫల్గుణకుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వాలు తీసుకువచ్చిన చట్టాలను వ్యాపారులు ముందుగా అవగాహన చేసుకుని ప్రభుత్వానికి ఏ విధంగా పన్నులు చెల్లించాలో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాపారస్తులు జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని, అజాగ్రత్తగా ఉంటే వారికి సమస్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాపారులు ఒక రోజుకి పదివేలకు మించి ఖర్చు నగదు చెల్లింపు చేయరాదన్నారు.అన్ని ఆర్థిక లావాదేవీలకు తగిన రసీదులు సాక్షాలు తీసుకొని లెక్క పుస్తకాలతో రోజు వారు నమోదు చేయాలని అన్నారు ఆ లెక్కల పుస్తకాలు, రసీదులను ఏడు సంవత్సరాల వరకు భద్రపరిచి అడిగినప్పుడు అధికారులకు చూపించాలన్నారు. వ్యాపారస్తులు లావాదేవీలు బ్యాంకు ద్వారానే చేయాలని అమ్మకల ప్రతిఫలాన్ని బ్యాంకు ద్వారా తీసుకుంటే చిన్న వ్యాపారస్తులకు ఎన్ని శాతాన్ని బదులు ఆరు శాతం నే ఆదాయంగా పరిగణిస్తారు. వ్యాపారస్తులు ఆదాయపు పన్ను రిటర్న్లను ప్రతి సంవత్సరం సకాలంలో దాఖలు చేయాలని వ్యాపారంలో టర్నోవర్ సమస్యనికి రెండు కోట్లు మించితే తప్పని సరిగా మీ ఆడిటర్ వద్ద ఆడిట్ చేయించుకుని సరైన లెక్కల ధ్రువపత్రం పొందాలన్నారు.సకాలంలో దాఖలు చేయకపోతే వేయి రూపాయల నుంచి పదివేల వరకు ఆలస్యాన్ని బట్టి అపరాధ రూపం విధిస్తారు అన్నారు. వ్యాపార ఖర్చులలో జీవితాలలో కాంట్రాక్టు చెల్లింపులో రవాణా,అడ్వర్ టైజ్మెంట్,కమిషన్లు,వృత్తి నైపుణ్య దారుల చెల్లింపులో కొన్ని పరిమితులకు లోబడి మూలంలోనే టీడీఎస్ పన్ను మినహాయించుకొని ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందన్నారు.వ్యాపారస్తులు ప్రతివారం ఆదాయం పన్ను పోర్టల్ లో మీ పేరున ఏవైనా నోటీసులు, ఆర్థిక లావాదేవీలు కనపడితే వాటిని సరిచేసుకోవాల న్నారు. జీఎస్టీ పోర్టల్ లో మీ పేరున నోటీసులు,పన్ను డిమాండ్లు ఏమైనా ఉన్నాయోనని ప్రతి వారం పరిశీలించాలన్నారు.ప్రతి ఆర్థిక సంవత్సరం చివరిలో జిఎస్టి కింద ఆదేపన్ను చట్టం కింద మీ వార్షిక ఏ పన్ను నిబంధనలో వస్తుందో చూసుకోవాలన్నారు.జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలన్నారు.ఈ సమావేశంలో వ్యాపారులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు తిరుపతి, శ్రీకాళహస్తి, గూడూరు, సూళ్లూరుపేట, సత్యవేడు, పుత్తూరు, నాయుడుపేట, వెంకటగిరి, నుంచి వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కెవి.చౌదరి,కార్యదర్శి కె.రఘురామిరెడ్డి, ట్రెజరర్ ప్రసాదరావు,వైస్ ప్రెసిడెంట్ టి.సుబ్బరామ గుప్తా,కె.రాజేంద్రన్, జాయింట్ సెక్రెటరీ ఎం.వెంకటేశ్వర్లు, ఏ.బాలాజీ,సభ్యులు పి.చంద్రశేఖర్, ఏ.సురేష్ పాల్గొన్నారు.

# అంధత్వ నివారణే మా లక్ష్యం




**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు ప్రజలకు తమవంతు సేవ చేయాలనే సదుద్దేశంతో జైన్ సంఘం 2004న తొలి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజల నుండి అశేష స్పందన లభించిందని జైన్ సంఘం ప్రతినిధి సుభాష్ జైన్ అన్నారు. చిత్తూరు నగరం లోని స్థానిక రాములు గుడి వీధిలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో అంధత్వ నివారణే జైన్ సంఘం లక్ష్యమని, అంధత్వ నిర్మూలన దిశగా ఇది మా చిన్నప్రయత్నమే అయినా దీన్ని ప్రజలు స్వాగతించడం మా పూర్వజన్మ సుకృతమని తెలిపారు. ఉచిత కంటి శిబిరంలో తిరుపతికి చెందిన ప్రతిష్టాకమైన ఎస్.వి. అరవినిద్ ఐ హాస్పిటల్ డాక్టర్ల బృందం ద్వారా 114మందికి కంటి పరీక్షలు నిర్వహించి. 52 మందిని ఆపరేషన్కై ఎంపిక చేశారు. ఆపరేషన్కు ఎంపికైన వారిని ఆదివారం తిరపతికి తరలించారు. ఆపరేషన్కు అయ్యే ఖర్చులు, లైన్స్ చార్జిలు, రానుపోను బస్సు సౌకర్యం, భోజన వసతి, ఉండటానికి స్థలం అన్ని ఉచితంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన మాట్లాడుతూ జైన్ సంఘం అధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. గత నెల 68 మందికి ఆఫరేష్ జరిగిన వారికి ఈ నెల 23వ తేది రివ్యూ చెకప్ చేయబడినది. ఈ కార్యక్రమంలో ప్రేమ్ చంద్ జైన్, విశాల్ జైన్, సాగర్ జైన్, ప్రవీణ్ జైన్, లలిత్ జైన్, జ్యోతి, ఎవంత్ జైన్, కమలేష్ జైన్, అమిత్ జైన్, తదితరులు పాల్గొన్నారు.

# బోయకొండ గంగమ్మకు పూజలు

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు కిటకిటలాడారు ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తయిన తరుణంలో రాష్ట్రంతో పాటు కర్ణాటక తమిళ నాడులో నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు బోయకొండకు తరలివచ్చారు. దీంతో బోయకొండ భక్త జనసంద్రమైంది. కొండ దినాన్ని పురస్కరించుకొని ఆలయంలో అర్చకులు వేద పం డితుల ఆధ్వర్యంలో అమ్మవారిని అభిషేకించి విశేష అలంకరణ భావించారు వివిధ పుష్పాలతో ఆలయాన్ని అలంకరించారు ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు క్యూ లైన్ లలో అమ్మవారి దర్శనం కోసం వేచి ఉన్నారు వేసవిని దృష్టిలో ఉంచుకొని ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం భక్తులకు మౌలిక వస్తువులను సమకూర్చారు ఆలయ అధికార సిబ్బంది అర్చకులు సేవలందించారు.





# ఆశ్రమ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తాం

## -శ్రీ వ్యాసాశ్రమ పూర్వ విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆశ్రమ అభివృద్ధికి పూర్వ విద్యార్థులందరూ సహకరించి పూర్వవైభవ ప్రతిష్టాపనకు కృషి చేస్తామని శ్రీ వ్యాసాశ్రమ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షుడు రమణారెడ్డి, గౌరవ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ వితపు బాల సుబ్రమణ్యంలు స్పష్టం చేశారు.ఆదివారం స్థానిక అన్నమయ్య సర్కిల్ సమీపంలోని అంబేద్కర్ భవన్ సముదాయం నందు ఆశ్రమం యొక్క పూర్వ విద్యార్థుల సమ్మేళనం అలాగే ఆశ్రమ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్య ఆధ్యాత్మిక రంగంలో అభివృద్ధికి సహకరిస్తామని తెలియజేశారు.సమావేశంలో భాగంగా కొన్ని తీర్మానాలను చేశారు.ఇందులో నాలుగవ తరగతి నుంచి పదవ తరగతి వరకు బాలుర పాఠశాలను పున: ప్రారంభించాలని,ఏర్పేడు లోని వ్యాసాశ్రమం హెడ్ క్వార్టర్స్ నందు శ్రీ మలయాళ స్వామి కాంస్య విగ్రహ ఏర్పాటు, కన్యా గురుకులం గీత వైభను పునరుద్ధరిస్తూ కన్యా గురుకులంలో మేనేజర్ నిర్వహిస్తున్న కార్యాలయాన్ని తొలగించి మగవారికి ప్రవేశాన్ని నిషేధించుట,అదేవిధంగా ఆశ్రమ శతజయంతి 2026లో జరిగే ఉత్సవాలకు పూర్వ విద్యార్థులు ప్రతి ఒక్కరు సహకరిస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రమణారెడ్డి, గౌరవాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ వితపు బాలసుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి బలరామరాజు, సలహాదారు రిటైర్డ్ డిఈఓ టి.చెంగయ్య, రిటైర్డ్ ఆర్టిసి పిఆర్ఓ బి.కృష్ణారెడ్డి, అలాగే 65 మంది పూర్వ విద్యార్థుల హాజరయ్యారు.

# ఏర్పేడు వ్యాసాశ్రయం పరిపూర్ణానంద గిరి స్వామికి సన్మానం



**ఏర్పేడు మేజర్‌న్యూస్ :** ఏర్పేడు శ్రీ వ్యాసాశ్రమ తృతీయ పీఠాధిపతి పరిపూర్ణానంద గిరి స్వామికి 1962 నుంచి ఆశ్రమంలో విద్యా భ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు మెమెంటో అందజేశారు.

## నేడు పాండిచ్చేరిలో డాక్టరేట్ అందుకున్న మల్లీశ్వరి




**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్ హిందీ పండిట్‌గా పనిచేసే రాయల మల్లేశ్వరి ఆదివారం డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. పాండిచ్చేరిలో ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ నిర్వహించిన ఈ డాక్టరేట్ ప్రధానం కార్యక్రమంలో యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ డాక్టరేట్‌ను మల్లీశ్వరికి ప్రధానం చేసింది. ఈ సందర్భంగా రాయల మల్లేశ్వరి మేడం మాట్లాడుతూ తన తల్లిదండ్రులతో కలిసి ఈ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఇంటిలో ధ్యానం చేసే విధంగా ప్రోత్సహించడం, మొక్కలు పెంపకం పై అందరికీ అవగాహన కల్పించడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మల్లీశ్వరి తల్లిదండ్రులు రాయల భాగ్యమ్మ, రాయల శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ తెగువ భావితరాలకు ఆదర్శం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత స్వాతంత్ర సమరంలో భగత్ సింగ్ చూపిన తెగువ భావి తరాలకు ఆదర్శమని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి కొనియాడారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో భగత్ సింగ్ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 'భగత్ సింగ్ అమర్ రహే' అంటూ నినాదాలు ఇచ్చారు. భారత స్వాతంత్రం కోసం భగత్ సింగ్‌తో పాటు సుఖదేవ్, రాజ్ గురు ముగ్గురూ నవ్వుతూ ఉరికంబానెక్కిన గొప్ప స్వాతంత్ర సమరయోధులని మణి కొనియాడారు. నేటి యువత వారి త్యాగాలను తెలుసుకొని సామాజిక బాధ్యతతో, దేశభక్తితో మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పెనగడం గురవయ్య, గురునాథం, చుట్టు గురవయ్య, కుమార్, భాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

## 25న ప్రత్యేక విద్యుత్ అదాలత్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం సబ్ డివిజన్ కార్యాలయ ఆవరణలో ఈనెల 25న ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగాధర నెల్లూరు సబ్ డివిజన్, కార్వేటినగరం సబ్ డివిజన్ నగిరి సబ్ డివిజన్లో పరిధిలోని సెక్షన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు తమ సమస్యలను అధికారులకు తెలియజేయవచ్చు అన్నారు ఈ అదాలత్ కు చైర్ పర్సన్ శ్రీనివాస ఆంజనేయు మూర్తి రిటైట్ జడ్జి, ఆర్థిక సభ్యులు రామ్మోహన్ రావు, సాంకేతిక సభ్యులు అంజనీ కుమార్, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి, కావున మండలంలోని విద్యుత్ వినియోగదారులు రైతులు పాల్గొని వారి యొక్క సమస్యలను తెలుపవచ్చు న్నారు.

## మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కు స్పందన



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ పుంగనూరు నోబుల్ స్వామి వివేకానంద యువసేన వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి యొక్క సహకారంతో బి.ఎం.ఎస్ క్లబ్ ఆవరణమునందు ఆదివారం మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపుకు మంచి స్పందన వచ్చిందని డాక్టర్ శివ తెలిపారు. ఆయన మాట్లాడుతూ దాదాపు 40 మంది బ్లడ్ ఇవ్వడం జరిగిందని ఈ బ్లడ్ యూనిట్లను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ చిత్తూర్ కు తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, వివేకానంద యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## బలిజ సేన అధ్యక్షునిగా కుప్పాల వెంకటేష్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షులుగా కుప్పాల వెంకటేష్ దుమ్ము రాయల్ ని నియమించినట్లు శ్రీకాళహస్తి బలిజసేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా బలిజసేన శ్రీకాళహస్తి అధ్యక్షులు కుప్పాల వెంకటేష్ మాట్లాడుతూ బలిజల అభివృద్ధి, ఆశయసాధన కోసం తాను అహర్నిశలు కృషి చేస్తానని తనకు పదవి అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## గంగమ్మ జాతరపై పీస్ కమిటీ సమావేశం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సుగుటూరు గంగమ్మ జాతర ఈనెల 25, 26 తేదీల్లో జరగనున్న కారణంగా పట్టణంలోని ప్రముఖులు అధికారులతో పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఆదివారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాతరకు లక్షల సంఖ్యలో భక్తులువస్తారని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత మన అందరి మీద ఉందన్నారు. అలాగే అమ్మవారు ఊరేగింపు సమయంలో ఎటువంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ప్రజలు సమన్వయం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ కరెంట్ డిపార్మెంట్ ప్రొవిజన్ అండ్ ఎక్సైజ్ ఫైర్ ఎం.ఆర్.ఓ డిపార్మెంట్ అధికారులు కమిటీ సభ్యులు అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలుగును ఐచ్ఛికంగా తీసుకురావడం.. కడు శోచనీయం...

### -జిల్లా తెలుగు ఉపాధ్యాయ సంఘం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఇంటర్మీడియట్ ఎం బైపిసి విధానంలో ద్వితీయ భాషగా తెలుగును ప్రస్తుత విధానంలో కాకుండా ఐచ్ఛికంగా(ఆప్షనల్) తీసుకురావడం కడు శోచనీయమని తిరుపతి జిల్లా తెలుగు ఉపాధ్యాయుల సంఘం నాయకులు అన్నారు. ఇంటర్మీడియట్లో తెలుగు ఐచ్ఛికం (ఆప్షనల్) కాకుండా, తప్పనిసరిగా కొనసాగించాలని అదేవిధంగా తెలుగును ఆత్మగౌరవంగా ఉంచాలని డిమాండ్ చేస్తూ ఎస్వి జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ కేంద్రం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కళాశాలలోని ఆర్ఐఓ ప్రభాకర్ రెడ్డికి తెలుగు తప్పనిసరిగా కొనసాగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఆర్ఐఓ ప్రభాకర్ రెడ్డి.. తక్షణం ఇంటర్మీడియట్ కమిషనర్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ విద్యా సంస్కరణలో భాగంగా.. ఇప్పటివరకు ద్వితీయ భాషగా తప్పనిసరిగా ఉన్న తెలుగు భాషను ఆప్షనల్ సబ్జెక్టుగా మార్పు చేయడం వల్ల భవిష్యత్తులో తెలుగు ప్రశ్నార్థకమవుతుందని వాపోయారు. భారతదేశంలో మొట్టమొదటి భాషా ప్రయత్నంగా అవతరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రాచీన హోదా కలిగిన తెలుగును ఈ విధంగా చేయడం ఒక్కసారిగా కలవరపాటుకు గురిచేసిందని అన్నారు. భాషా సాహిత్యాలు ఒక జాతి సంపదని, మానవీయ విలువలు పెంపొందించి సమాజ నిర్మాణానికి దోహదం చేస్తాయని తెలిపారు. ఉన్నత విద్యలో తెలుగు భాష ప్రాధాన్యాన్ని తగ్గించడం తొందరపాటు చర్య అని, ఈ విధమైన నిర్ణయం తెలుగు ప్రజలందరి ఆత్మగౌరవం దెబ్బతింటుందన్నారు. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు వారి మాతృభాషలకు పెద్దపీట వేస్తుంటే..మన రాష్ట్రంలో మాత్రం భాషపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపడం దారుణం అన్నారు. ఇటీవల ప్రధాని మోదీ కూడా భాషల ప్రాధాన్యతను ప్రస్తావించారని,ప్రజల ఆత్మగౌరవం తెలుగు భాష అని స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆనాడే కొనియాడారని పేర్కొన్నారు. మాతృభాషను తక్కువ చేసి చూడటం కన్నతల్లిని అవమానించినట్లే అవుతుందని, తక్షణం ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని, లేనిపక్షంలో మళ్లీ భాషా ఉద్యమాలకు దారితీస్తుందని ప్రభుత్వాన్ని సున్నితంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాదెండ్ల శ్రీమన్నారాయణ, డాక్టర్ దుర్గారావు,మీరా సాహెబ్, మునీంద్ర, గంగాధర్,డాక్టర్ జయమ్మ, వెంకట్రావు, శిరీష, రమ, ఉమాదేవి, మోహన్, శశికళ నాగేశ్వరరావు, వాణి, డాక్టర్ ధనమ్మ, డాక్టర్ వెంకటరమణమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ ఆత్మస్థైర్యాన్ని, శారీరక దృఢత్వం : డిఎస్పీ

**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సరోజిని కళ్యాణ మండపంలో కెనిషిటో ర్యూ కరాటే దు ఇండియా ఆధ్వర్యంలో కరాటి బెల్ట్ ఫీడింగ్ ఈయామి నేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమనకు ముఖ్యఅతిథిగ డిఎస్పీ నరసింహమూర్తి, సీఐ గోపి, వెంకటేశ్వర్లు, రవి నాయక్, తిమ్మయ్య , కరాటే కోచ్ ధనుష్, కమిటీ మెంబెర్లు సతీష్, సురేష్, గౌతమ్, తల్లిదండ్రులు మొదలైన వాళ్ళు పాల్గొన్నారు. ముందుగా అతిధులు చేతులమీదుగా దీప ప్రజ్వాలన కార్యక్రమంతో కార్యక్రమం ప్రారంభమైనది. అనంతరం బెల్ట్ ఎక్సమినేషన్ బాక్సింగ్ ట్రాయినిగ్ కార్యక్రమం ప్రారంభమైనది. విద్యార్థులు చేసిన విన్యాసాలని అతిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు వీక్షించారు. డిఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు కరాటే లోని బెల్ట్ ఫీడింగ్ కార్యక్రమం చాలా ముఖ్యమైనదని తెలిపారు. ఒక స్థాయి నుంచి ఇంకొక స్థాయికి రంగుల రూపంలో గుర్తించటం అని తెలిపారు ప్రస్తుతం బ్లూ నుంచి టు గ్రీన్ రంగు కి విద్యార్థులను అప్గ్రేడ్ చేస్తారు. మార్షల్ ఆర్ట్స్ వల్ల విద్యార్థులు యొక్క చురుకుతనం పెరుగుతుందని, శారీరక ద్రడత్వం మానసిక ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. ముఖ్యంగా ఇప్పుడుఉన్న తల్లిదండ్రులు పిల్లలకు ఫోన్లు అలవాట్లు చేయకుండా విద్యార్థులను ఇలాంటి క్రీడల్లో అలవాటు చేస్తే వాళ్ళ భావి భవిష్యత్తు బాగుంటుందని కోరారు.

## ఎమ్మెల్యే బొజ్జల చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చొరవతో తాగునీటి సమస్య పరిష్కారమైంది. మండల పరిధిలో గల ఈదుల గుంటలో చాలా ఏళ్లుగా తాగునీటి సమస్య ఉంది. ఈదులగుంటలో తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు పలు పర్యాయాలు అధికారులకు విన్నవించారు. అదేవిధంగా గత పాలకులకు కూడా తమగోడు వెళ్లబోసుకున్నారు. అయితే వారెవ్వరూ ఈదులగుంటలో తాగునీటి సమస్య పరిష్కరించలేదు. అయితే ఇటీవల ఈ సమస్యను టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, అమ్ములు, ఈదులగుంట వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించారు. ఈదుల గుంటలో తాగునీటి బోరు వేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు ఈదులగుంటలో తాగునీటి బోరు వేసి సమస్య తీర్చారు. దీంతో స్థానికులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## బోయకొండ గంగమ్మ ఆలయంలో చల్లా బాబు ప్రత్యేక పూజలు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాగానపల్లి పంచాయతీ దండుపాలెం గ్రామంలో కొత్తగా నిర్మించిన బోయకొండ గంగమ్మ ఆలయం నందు పూజా కార్యక్రమాలలో ఆదివారం టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి సి.వి.రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ రాంబాబు హరి మహేంద్ర మోపూరి మోహన్ భీమగాని పల్లి మాజీ సర్పంచ్ రమణ వద్దెర సంఘం సుబ్రహ్మణ్యంపెద్ద సంఖ్యలో గ్రామస్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అదుపు తప్పి చెట్టును ఢీ కొన్న కారు

### - మహిళ మృతి... ఆరుగురుకి గాయాలు

### - గాయపడినవారిని చెన్నై స్టాన్లీ హాస్పటల్‌కు తరలింపు

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో పెరియవట్టు గ్రామం వద్ద ఆదివారం చెన్నై తాంబరంకు చెందిన కారు అదుపు తప్పి చెట్టును ఢీ కొనడంతో ఓ యువతి అక్కడకకడకే మృతి చెందగా ఆరుగురుకి గాయాలయ్యాయి. తడ పోలీసుల వివరాల మేరకు చెన్నై తాంబరం ప్రాంతానికి చెందిన ఏడుగురు స్నేహితులతో కలిసి విహారయాత్ర కోసం వరదయ్యపాలెం మండలం ఉబ్బలమడుగు వాటర్ ఫాల్స్‌కి వస్తుండగా మార్గమధ్యంలో పెరుగుట గ్రామ వద్దకు వచ్చేసరికి డ్రైవర్ అతివేగంగా వస్తుండగా కారును అదుపు చేయలేక చెట్టును ఢీకొన డంతో సాంబ్రిన్ ఫాతిమా (21) యువతి అక్కడకక్కడే మృతిచెందగా మిగిలిన ఆరుగురు గామపడడంతో వారిని ఎలాఊరు హాస్పిటల్‌కి 108 వాహనంలో తరలించారు. అక్కడ వారి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని చెన్నై స్టాన్లీ హాస్పిటల్‌కి మెరుగైన వైద్యం కోసం తరలించి ప్రమాదానికి గల కారణాలను స్థలం వద్ద సూళ్లూరుపేట సిఐ ఎం మురళీకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె కొండప్ప నాయుడు తెలిపారు.

## విఆర్ఓ సంఘం అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యం ఆచారి



పెద్దపంజాణి, మేజర్ న్యూస్: చిత్తూరు జిల్లా పలమనేరు డివిజన్ విఆర్వోల సంఘం అధ్యక్షుడిగా పెద్దపంజాణి మండలానికి చెందిన సుబ్రహ్మణ్యంఆచారి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వెంకట్రావు, వెంకటేష్, అక్బర్ సెక్రటరీగా వినయ్ కుమార్, జాయింట్ సెక్రెటరీలుగా లోకనాథం, రాజేంద్ర, గంగులమ్మ ఆర్గనైజింగ్ సెక్రటరీగా శిరీష, వెంకటరత్నం, జయరాం కోశాధికారిగా జి రాజన్న ఎన్నికయ్యారు.

## జనసైనికులు పేదలకు అండగా నిలవాలి

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక 35వ డివిజన్ నాయకులు డాక్టర్ హరికృష్ణా రాయల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం రైల్వేకాలనీలోని వార్డు సచివాలయం ఆవరణలో ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. జనరల్ మెడిసిన్, గైనకాలజీ సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ శిభిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్వయంగా బిపి పరీక్ష చేయించుకున్నారు. అనంతరం రోగులకు మందులను పంపిణీ చేశారు. పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. జనసేన శ్రేణులు పేదలకు సేవ చేయడంలో ముందుండాలని ఆయన కోరారు. డాక్టర్ హరికృష్ణ వైద్యశిభిరం నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ అఖిల, డాక్టర్ కళ్యాణ్ కుమార్ లతోపాటు జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పోరేటర్లు వరికుంట్ల నారాయణ, అన్నా అనితా యాదవ్, ఎన్డీఏ నాయకులు సింగంశెట్టి సుబ్బరామయ్య, రాజా రెడ్డి, నైనార్ శ్రీనివాస్, కంచి శ్యామల, గుత్తా నాగరాజు రాయల్, ఆర్సీ కుమార్, ఆముదాల వెంకటేష్, ఆళ్వార్ మురళీ, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర నిర్వహణలో భక్తులకు ఇక్కట్లు రాకూడదు

### ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్



**గూడూరు, మేజర్‌న్యూస్:** పోలేరమ్మ జాతర సందర్భంగా తరలి వచ్చే భక్తులకు ఎటువంటి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం తూర్పు కనుపూరులో దేవాదాయశఖ, ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ జాతర గ్రామంలో మంచినీరు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పెద్ద సంఖ్యలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు పొంగళ్లు నుంచి దర్శనం వరకు తీసుకోవల్సిన జాగ్రాత్తలపై వివరించారు. జాతర గ్రామంలో వైద్య సహాయక బృందాలు నిర్వహణపై వైద్యాధికారులు వివరించారు. అగ్నిమాపక శాఖ, ఆర్‌డబ్ల్యుఎస్. ఆర్టీసి అధికారులు తమ మందస్తు ఏర్పాట్లు వివరించారు. జాతర గ్రామంలో మద్యం విక్రయాలపై అబ్కారీ శాఖ అధికారులు ప్రత్యేక ప్రణాళిక ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాఘువేంద్రమీనా, డిఎస్‌పి గీతాకుమారి. ఇఓ నవీన్‌కుమార్ దశరధరామిరెడ్డి, ఒబ్బాయి శివకుమార్, చెరుకూరి పద్మజ, పురుషోత్తమ్‌రెడ్డి, ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, చిరంజీవి, పోలీసుల అధికారులు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం నాయకులు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.





## తిరుపతి నగర పాలకలో.. పన్ను పోటు

(మొదటిపేజీ తరువాయి)

టాక్స్ ఎగ్గొడుతున్నారు. ఇక పురాతన భవనాలు, ఇంటి నెంబర్ల మార్పు, ట్రస్ట్‌లు, సంస్థల పేరుతో దాదాపు కోట్ల వరకు టాక్స్ ఆదాయం నగర పాలక ఖజానాకు చేరడం లేదు. సామాన్యులు, మధ్యతరగతి వర్గాలనుండి బకాయిలు అత్యంత తక్కువగా ఉన్నట్లు అంచనా, ఇవి పక్కన పెడితే.. తాజాగా బకాయిల చిట్టా లెక్కల ప్రకారం కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. వీటిల్లో వేళ్ళల్లోనే లెక్కపెట్టగలిగే సంఖ్యలోనే గల బడా వర్గం నుండి దాదాపు కోట్లకు పైగా మొండి బకాయిలు ఉన్నట్లు సమాచారం. బాకాయిదారుల్లో వస్త్ర దుకాణాలు, హెూటల్స్, రెస్టారెంట్లు, లాడ్జి, హెూం స్టేలు కళాశాలలు, కార్పొరేట్ సంస్థలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడా నేతలు బకాయిదారుల జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. చాలా వరకు పన్నులు వసూళ్లు పూర్తైనట్లు నగరపాలక అధికారులు చెబుతున్నారు. కాని మిగిలిన కట్టని అత్యధిక మొత్తం బడా వర్గాలదే. ఒన్ టైం సెటిల్మెంట్ ప్లాన్తోనే, ట్యాక్స్ ఎగవేతలు 2024-25 ఆర్థిక సంవత్సరం ముగింపు ఉంది ఈనెల మార్చి 31వరకు బకాయిలు చెల్లించకుండా గెంటుకు రావడం ఈ మొండి ఘట్టాల వ్యూహంగా ప్రచారం సాగుతోంది. సంవత్సర చివర్లో అధికారుల ఒత్తిడి మేరకు బకాయిలు చెల్లిస్తున్నట్లుగా బిల్డప్ ఇచ్చి రూ.30, 40 లక్షలు బకాయిలు ఉంటే.. ఐదు ఆరు లక్షలు చెల్లించి చేతులు దులుపుకోవడం చేస్తున్నారు. ఈ విధంగా కొన్నేళ్లలో స్థానికంగా కొందరు బడా వ్యాపారులు, వ్యాపార సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, ప్రముఖ నేతలు.. చెల్లించాల్సిన బకాయిలు సుమారు కోట్లకు పైనే ఉన్నట్లు సమాచారం. మొండి బకాయిలుగా మారిన వీరి విషయంలో ఆదాయం సేకరించడమే లక్ష్యంగా.. ప్రభుత్వం వన్ టైం సెటిల్మెంట్‌కి దిగివస్తుందని ఈ బడా బకాయి దారులు ఎదురుచూస్తున్నట్లు కొందరు నగరపాలక అధికారులే చెప్పుకొస్తున్నారు. అందుకోసమే లక్షలకు లక్షలు బకాయిలు చెల్లించకుండా ఏళ్ల తరబడి గెంటుకొస్తున్నారని పెదవి విరుస్తున్నాడు. గతంలో ఇలాంటి మొండి బకాయిల విషయంలో వన్‌టైం సెటిల్మెంట్లు, వడ్డీ మాఫీలు నిర్వహించిన సందర్భాలున్నాయి. ఇప్పుడు కూడా అదే అమల్లోకి వస్తే ఒక్కో బడా వ్యాపారికి, బడా నేతకు లక్షల్లో కలిసి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని మొండిగా తయారై వీళ్లంతా మొండి బకాయిదారులుగా మారి పోయినట్లు కనిపిస్తోంది.

**బెదిరింపులూ, కటింగ్లూ, పేదవర్గాలకేనా..?** సాధారణంగా ఏదైనా పన్ను సక్రమంగా చెల్లించకపోతే.. నగరపాలక సంస్థ సిబ్బంది రంగంలోకి దిగి నానా యాగి చేస్తుంటారు. సామాన్యులపై ఉక్కు పాదం మోపి, ముక్కు పిండి మరి టాక్స్ వసూళ్లు సాగిస్తారు. రూ.10వేలు చెల్లించాల్సివస్తే చాలు నోటీసులు అంటించి, జాం టాం చేస్తూ పబ్లిక్‌లో పంచాయితీ పెట్టేస్తారు. ఎవరైనా అప్పులు ఇబ్బందితోనో అనారోగ్యంతోను సమయానికి ట్యాక్స్ చెల్లించకపోతే.. ఆ ఇంటికి గాని వ్యాపార దుకాణానికి గాని కుళాయి కనెక్షన్లు, విద్యుత్ కనెక్షన్లు నిలిపివేస్తుంటారు. ఈ ఏడాది కూడా.. ఇప్పటికే చాలామంది సామాన్యులకు వాటర్ కనెక్షన్లు కట్ చేసి పన్నులు చెల్లించాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. నగర అభివృద్ధిలో టాక్స్ ఆదాయం ప్రధానమైన భూమిక పోషిస్తుంది అనడంలో సందేహం లేదు. మననగరాన్ని మనమే పరిరక్షించుకోవాలి. అభివృద్ధి చేసుకోవాలన్న కుతూహలం, సంకల్పం.

నగరంలో ఉన్న ప్రతి ఒక్కరిలోనూ ఏర్ప డాలి.. దీన్ని దృష్టించి, కాస్త కష్టమైనా ట్యాక్స్‌లను నగర పాలక ప్రజలు సమ యానికి చెల్లించి నగరాభివృద్ధిలో బాధ్యులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ఎక్కడో 100లో 5 నుండి 10 శాతం మంది ఆర్థిక ఇబ్బందుల వల్ల. పరిస్థితులు తారుమారు కావడం వల్ల, ఇళ్ళు, ఇతర వ్యాపార సంస్థలకు సమయానికి టాక్స్ చెల్లించలేకపోవచ్చు. అలాంటివారికి వాస్తవ పరిస్థితులను దృష్టించి నగరపాలక సిబ్బంది, అధికారులు కొంత సమయం ఇవ్వడం సమం జసం, అలాగే ఆర్థికంగా ఎదిగి, అతఃపాతాళానికి పడిపోయిన వ్యాపారులు కూడా ఉండొచ్చు. వాళ్ళు కూడా ఒక్కొక్కసారి టాక్స్ చెల్లించలేకపోవచ్చు. వారి విషయంలో కూడా అప్పటి పరిస్థితిని బట్టి నగరపాలక సంస్థ అధికారులు లేదా పాలకవర్గ కమిటీ కాస్తంత వెసులుబాటు కల్పించే అవకాశాలు ఉన్నాయి. కానీ ప్రస్తుతం తిరుపతి నగరంలో పరిస్థితి కనిపించడం లేదు. దినదినాభివృద్ధి చెందుతూ తిరుపతి నగరం కంటే ఎక్కువ డెవలప్ అవుతున్న బడా ప్రముఖులు, నేతలు, వ్యాపార సంస్థలే... తాము చెల్లించాల్సిన లక్షల రూపాయల టాక్స్‌ను సక్రమంగా చెల్లించడం లేదు. నగరం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ.. మాకేంటి సంబంధం అన్నట్లుగా బడా సంస్థలు, వ్యాపారులు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. బకాయిదారుల్లో రాజకీయ ప్రముఖులు, వ్యాపారులు వందల కోట్ల ఆస్తులకు పడగలెత్తిన బడా కార్పొరేట్ ప్రతినిధులు ఉండడం చూస్తే.. తిరుపతి నగరంపై వారికున్న ప్రేమ, చిత్తశుద్ధి ఏపాటితో తేటతెల్లమవుతుంది. దీనికి తగ్గట్టు.. అందరి విషయంలోనూ ఒకే విధంగా వ్యవహరించాల్సిన నగరపాలక సంస్థ అధికార యంత్రాంగం కూడా, పేదవారికి ఒకలా, గొప్పవారికి ఒకలా చట్టాలను కొనసాగిస్తుంది. పేదలపై తెచ్చిన ఒత్తిడి ఈ నగరంలో పెద్దలపై ఎక్కడా కనిపించడం లేదు. ఈ పరిధిలో ఏళ్ల తరబడి టాక్స్‌లను సక్రమంగా చెల్లించలేని వ్యాపారుల పైన, బడా సంస్థల పైన కనీస చర్యలు తీసు కున్న దాఖలాలు కూడా లేవన్న విమర్శలే సర్వత్ర వినిపిస్తున్నాయి. రాజకీయ ఒత్తిళ్ళో లేక మామూళ్ల వ్యవహారాలో తెలియదు గానీ, ఆ స్థాయిలో ఉన్న బకాయిదారులకు విద్యుత్, వాటర్ కట్ చేసిన పరిస్థితి ఇప్పటికీ కనిపించడం లేదు. మరిఇలాంటి వారిపై త్వరలో కీలక నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర పుర పాలక మంత్రి మీడియా ఎదుట స్పష్టం చేశారు. మరి ఆ నిర్ణయం వారు ఊహించినట్టు వన్‌టైం సెటిల్మెంట్ లేదా వడ్డీ మాఫీఅన్న దిశగా ఉంటుందా? లేక ఉక్కు పాదం మోపి, వడ్డీతో సహా ముక్కుపిండి వసూళ్లు చేసే దిశగా కఠిన తరంగా ఉంటుందా అన్నది వేచి చూడాలి మరీ?

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## బి సి సంఘాలచే ఎల్. భాస్కర్ కు సన్మానం



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఏక గ్రీవంగా ఎన్నికైన న్యాయవాది ఎల్. భాస్కర్ కు ఆదివారం అయన కార్యాలయంలో బి. సి. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. కృష్ణమూర్తి, వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు, బహు జన హక్కుల సాధాన సమితి రాష్ట్ర అధ్యక్షులు గంపల గంగరాజు, వి. ఆర్. ఎస్. ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల విజయ్ మోహన్, వాల్మీకి సంఘ నాయకులు బి. లక్ష్మన్న, టి.మంజు నాథ్,కొటికి శేఖర్, ఎం.నరసింహులు, బాలాజి లు కలిసి ఘనంగా సన్మానించారు. బడుగు,బలహీన వర్గాల వారికి న్యాయం చేయడంలో ముందుండే వ్యక్తి గా ఎల్. భాస్కర్ కు గుర్తింపు ఉందని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నేత గిడుగు రుద్రరాజుకి ఘన స్వాగతం

**- కాంగ్రెస్ నేత తలపా దామోదర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజుకి శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, తమటం వెంకట నరసింహులు, లోకేష్ రెడ్డి, చిట్టిబాబు, శివశంకర్, కరీముల్లా, సురేందర్ రెడ్డి, మురళి, కలిందర్, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

## ఐరాల మండల బిజేపీ అధ్యక్షులుగా పి.సునీల్ కుమార్ ఆచారి



**ఐరాల,(మేజర్ న్యూస్):** ఐరాల మండల భారత జనతాపార్టీ అధ్యక్షులుగా ఐరాల మండలం మద్దిపట్లపల్లి గ్రామ పంచాయతీ మద్దిపట్లపల్లి గ్రామా నికి చెందిన పి.సునీల్ కుమార్ ఆచారి ని ఆదివారం నియమించారు.. ఈమేరకు చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు కె చంద్రమోహన్,పూతలపట్టు నియోజకవర్గం ఇన్ చార్జి భానుప్రకాష్,సుజిత్ రెడ్డి, లు ఐరాల మండల భారత జనతాపార్టీ మాజీ అధ్యక్షులు ఎం. కుమార్ ఆధ్వర్యంలో ఐరాల మండల భారత జనతాపార్టీ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా భారత జనతాపార్టీ కి మద్దిపట్లపల్లి కి చెందిన పి.సునీల్ కుమార్ ఆచారి చేసిన సేవలను గుర్తించి ఆదివారం పి.సునీల్ కుమార్ ఆచారి అధ్యక్షులు గా, ప్రధాన కార్యదర్శి సి అశోక్ ,టి.గుణశేఖర్, ఉపాధ్యక్షులుగా పి ఎస్ ప్రేమనా ధ,ఐ మోహన్ రెడ్డి, బి.అనురాధ,ఎస్ రామూర్తి నాయుడు,కె తులసి, కార్యదర్శగా భాస్కర్ నాయుడు, జి నాగార్జున ఆచారి, ఎం. మోహన్, డి.మహేష్. పి.చిరంజీవి, కోశాధికారి గా. త్యాగరాజు రెడ్డి, కార్యవర్గసభ్యులు కె. గిరిబాబురెడ్డి, కె రంగయ్య సి విజయ్, కె రవి ,పి శివాజీ,కె కార్తీక్ దయానంద లను ఎంపిక చేశారు. తనపై నమ్మకం ఉంచి నాకు ఐరాల మండల భారతీ య జనతాపార్టీ అధ్యక్షలుగా నియమించినందుకు భారతీయ జనతాపార్టీ తనవంతు సేవలు అందిస్తామని జిల్లా భారతీయ జనతాపార్టీ కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీకమిటీలకు కృతజ్ఞతలు ఐరాల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పి.సునీల్ కుమార్ ఆచారి తెలిపారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**లినాయుడుపేట, మేజర్న్యూస్:** నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ నందు ఆదివారం రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సమైక్య అధ్యక్షుడు దేవరపల్లి బిక్షాలు మాదిగ ఆధ్వర్యం లో సూళ్ళురుపేట నియోజకవర్గ మాదిగ ఉద్యోగుల సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక జరిగింది.ఎం ఈ ఎఫ్ సులూరుపేట నియోజకవర్గ అధ్యక్షులుగా ఇలత్తురు ఈశ్వరయ్య,జనరల్ సెక్రటరీగా గంగిపంగి రాఘవ,అడిష నల్ జనరల్ సెక్రటరీగా సురేష్,గౌరవ అధ్యక్షులుగా చేవూ రు చెంగయ్య చంద్రబోస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంగిపంగి శ్రీనివాసులు వైస్ ప్రెసిడెంట్ మేకల శారదా దేవి,రామ్ కుమార్ పర్రి కృష్ణయ్య,కార్యవర్గ సభ్యులుగా ఉచ్చూరు రవీంద్ర ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగల ఉద్యోగ సమస్యల పరిష్కార సాధనగా కృషి చేస్తామని తెలిపారు.మందకృష్ణ అన్న సారధ్యంలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధన సాధ్యమైందని కొనియాడారు. అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా మాదిగ ఉద్యో గుల సమాఖ్య అధ్యక్షుడు ధనంజయ్య,తిరుపతి జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య జనరల్ సెక్రటరీ కొండాపురం శ్రీనయ్య,ఓజిలి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 10న మిక్స్‌డ్ బియ్యం టెండర్ కమ్ వేలం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారికి భక్తులు సమర్పించిన మిక్స్‌డ్ బియ్యం టెండర్ కమ్ వేలం ఏప్రిల్ 10న తిరుపతిలోని మార్కెటింగ్ విభాగం కార్యాలయంలో జరుగనుంది. మొత్తం 12,320 కిలోల బియ్యం వేలానికి సిద్ధంగా ఉంచారు. దీనికి సంబంధించి రూ.590/- డిడి తీసి టెండరు షెడ్యూల్ పొందవచ్చు. వేలంలో పాల్గొనేందుకు రూ.25,000/- ఇఎండిగా చెల్లించాలి. ఇతర వివరాలకు తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ కార్యాలయాన్ని ఫోన్ నెంబర్ 0877-2264429, సదరు నంబర్ తో కార్యాలయం వేళల్లో, టిటిడి వెబ్‌సైట్ శwww.tirumala.org సంప్రదించగలరు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు నియోజకవర్గంలో ని రొంటకుంట్ల రోడ్ నందు ఉన్న ఏఎస్ కల్యాణమండపం నందు వాల్మీకుల సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వాల్మీకి సంఘ అధ్యక్షులు పులి శ్రీనివాసులు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాల్మీకి ఎస్టి పునరుదరణ విషయం పై గ్రామ స్థాయి కమిటీలా బలోపేతం కార్యాచరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది కొన్ని వందలాది బైక్స్ ర్యాలీ 500 మంది తో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా సుకుమార్ బాబు, రిటైర్డ్ డీస్పీ రాష్ట్రఎంబీసీ ప్రెసిడెంట్ రవి అలాగే బాగారెడ్డి, లాయర్ టి రెడ్డెప్ప, పెద్దరికుంట సర్పంచ్ సి భాస్కర్, టీచర్ గురునాథ,రాష్ట్ర ఉపాధ్యాక్షులు, జై సింహ,చిత్తూరు జిల్లా అధ్యక్షులు గడిదేశీ వెంకటరమణ, చిత్తూరు జిల్లా యువత అధ్యక్షులు ముదరంపల్లి రెడ్డెప్ప,చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మదనపల్లి గంగాధర పలమనేరు నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు దొరస్వామి నాయుడు,పలమనేరు సమన్వయకర్త మల్లప్ప, పలమనేరు నియోజకవర్గం సలహా దారులు రాయలపేట శంకరకుమార్ పలమనేరు నియోజకవర్గం యువత అధ్యక్షులు టి రమేష్, పెద్దపంజాని మండల అధ్యక్షులు బోరెవెల్స్ మణి, ఉపాధ్యకులు, బాలసుబ్రమణ్యం,పెద్దపంజాని మండల యువత అధ్యక్షులు పెద్దరికుంట హరి వాల్మీకి కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చెయ్యడం జరిగింది. మంగళ గుంట చెరువు కట్ట కబ్జా. తొట్టంబేడు మేజర్ న్యూస్ : తొట్టంబేడు మండలంలో ఇసుక, మట్టి, గ్రావెల్స్ మాఫియాలు చెలరేగిపోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కొంత మేరకు పరిపాలన గాడిలో పడింది. అయినప్పటికీ కబ్జాలు యధాతధంగానే కొనసాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఓ సామాజిక వర్గానికి చెందిన వాళ్ళు యధాతథంగా కబ్జాలు కొనసాగుతూనే ఉన్నాయి, చేస్తూనే ఉన్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఈ నేపథ్యంలో తొట్టంబేడు మండలంలోని చిన్న కనపర్తి గ్రామం లోని మంగలిగుంట చెరువు కట్ట కబ్జా చేసేసారు. సుమారు 15 రోజులు కిందట రాత్రికి రాత్రి జెసిపితో బలంగా ఉన్న చెరువు కట్టను కుదించేశారు. గతంలో ఈ చెరువు కట్ట వద్ద కొన్ని సంవత్సరాల క్రిందట తెలుగు గంగ కాలువ తెగిపోయింది. మంగలి గుంట చెరువు పూర్తిగా కబ్జాకు గురై పూర్తిగా కనుమరుగైపోయింది. చెరువు కట్టపై గడ్డివాములు, పేడ దిబ్బలతో దర్శనమిస్తుంది. చెరువు కట్టను పూర్తిగా కుదించేసి సుమారు 50 సెంట్లు భూమి వరకు కబ్జాకు గురైనట్లు విమర్శలు వ్యక్త మవుతున్నాయి. చెరువు తూము ద్వారా పంట కాలువలకు నీరు అందాల్సి ఉంది. అయితే కాలువ కూడా కబ్జా కావడంతో నీరు ఎటుపోనీ పరిస్థితి ఏర్పడింది. చెరువు కట్ట కబ్జాకు గురవుతున్న ఇరిగేషన్ శాఖ అధికారులు ఏమి పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి. ఇరిగేషన్ శాఖ అధికారులు అవినీతి ఊబిలో కూరుకుపోయి మండలంలో చెరువులు గురించి పట్టించు కోవడం లేదని పలువురు రైతులు విమర్శిస్తున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా రైతులు కోరుతున్నారు.

## మధ్యాహ్నం భోజనం కార్మికులు కడుపులు కొట్టొద్దు

### - ఉద్యోగ భద్రత కల్పించాలి - ఏఐటియుసి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం డొక్కా సీతమ్మ మధ్యాహ్నన భోజనం కార్మికులు సమావేశం శ్రీకాళహస్తిలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్మిక సంఘంలో ఎక్కువ మంది మహిళలు పనిచేస్తున్నారని మహిళలు కడుపులు కొట్టే విధంగా కొంతమంది అధికారులు పనిచేస్తున్నారని దీనిని ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని మహిళా కార్మికులకు అండగా ఏఐటియుసి ఉంటుందని అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చినటువంటి వాగ్దానాలను అమలు చేయాలని. మధ్యాహ్నం భోజన మెనూ చార్జీలు ఒక్కరికి కనీసం 20 రూపాయలకు పైగా పెంచాలని కార్మికులందరికీ గుర్తింపు కార్డులు డిఇఓ సంతకంతో ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రాజకీయ వేధింపులు ఆపాలని కోరారు. కార్మికులు జీతం కనీసం 10 వేలుకు తక్కువ లేకుండా ఉండాలని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం కోసం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా కార్మికులను విజయవాడ ధర్నా చౌక్ నందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వారు అన్నారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో డ్వాక్రా సంఘ మహిళలను మధ్యాహ్నం కార్మికులకు పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని వండి పెట్టాలని జిల్లా కలెక్టర్ నుండి బెస్ట్ కుకింగ్ అవార్డు తీసుకున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన మహిళ కార్మికుల కడుపులో కొట్టే విధంగా ఎమ్ ఈఓ పాఠశాలలను తీసి తన బంధువులకు కేటాయించడం చాలా దుర్మార్గమైన విషయమని దీనిపై రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలకు కార్మికులు సిద్ధపడాలని దానికి ఏఐటియు సి అండగా ఉంటుందని జిల్లాలోని మధ్యాహ్నం భోజన%శీ% కార్మికులంతా అండగా ఉంటారని వారు అన్నారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసులు. జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలు అమలు చేయాలని కార్మికులపై రాజకీయ వేధింపులు ఉండకుండా చూడాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కార్మికులకు అండగా ఉంటూ మా నుంచి తీసివేసిన పాఠశాలలు తిరిగి మాకు ఇప్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు శాంతి సునీత. రాములమ్మ. మునీశ్వరి అమ్ములు. రాజేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.

